**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**

Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994


Dare to Write... Dare to fight

# వజ్రభారతి


vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 | సంచిక : 86 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: గురువారం 26 -3-2026 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com



### ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజం హబ్‌గా

# అభివృద్ధి లక్ష్యం

**ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ తో పర్యాటకశాఖ ఎంఓయూ..!**

**ఏపీ పర్యాటక శాఖ ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ మధ్య ఎంఓయూ**

**సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం**

**తెలుగు వంటకాలను ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నం**

**ప్రాంతీయ ఆహార సంస్కృతికి ప్రాధాన్యం..**

రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని



# ఏప్రిల్ మొదటి వారంలో 1.12 లక్షల ఇళ్లిస్తాం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంప్రతిష్టాత్మకం...
- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక...
- స్థానికసర్పంచ్‌లకూ పూర్తి అధికారం
- ఇళ్లలో ఉండకుంటే ఇతరులకు కేటాయింపు...
- ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్

మిగతా 2లో

## తెలంగాణలో మరో కొత్త పార్టీ..

- మార్చి 27న ప్రకటించనున్న కవిత..
- ముహూర్తం ఖరారు..



## పాకిస్తాన్ "బ్రోకర్ దేశం", మనం కాదు..

**ఇరాన్ యుద్ధం ఆపేందుకు పాక్ మధ్యవర్తిత్వం..**

**ఆల్ పార్టీ మీట్‌లో ఇచ్చిపడేసిన జైశంకర్..**





# పెట్రోల్ కొరత..

- కొన్నిచోట్ల యాజమాన్యాల 'నో స్టాక్' బోర్డులు
- పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన
- సోషల్ మీడియాలో వార్తలు, వదంతులతో కలవరం
- కిక్కిరిసిన బంకుల్లో పడిగాపులు
- అవసరం లేకున్నా ట్యాంకులు నింపుకుంటున్న వైనం
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు

**హైదరాబాద్‌లో సరిపడా నిల్వలు**

**కంపెనీలు, డీలర్లదీ అదే మాట**

హైదరాబాద్: ఇంధనం సెగ రాష్ట్రంలోని వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆయిల్ కొరత వార్తలు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే దేశంలో ఎక్కడా చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే విషయం పదేపదే చెబుతోంది. ఆయిల్ కంపెనీలు సైతం సరిపడా డీజిల్, పెట్రోల్ నిల్వలున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటనలిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. హైదరాబాద్ మహానగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గత రెండు

మిగతా 2లో



# మంగళగిరిలో ఘనంగా రామాలయ పునఃప్రతిష్ఠ..

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గమైన మంగళగిరిలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని కొప్పురావుకాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న లోకేశ్‌కు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు సాదర స్వాగతం పలికారు. అనంతరం పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ హనుమత్, లక్ష్మణ, సీతాసమేత రాముల వారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లోకేశ్, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్

మిగతా 2లో

## రామతీర్థం గిరిప్రదక్షిణ మార్గాన్ని వర్చువల్ గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం..!


అమరావతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం గిరిప్రదక్షిణ మార్గాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం మాధవి పాల్గొన్నారు. సీతారాముని పేట

మిగతా 2లో



# ఇరాన్‌కు అమెరికా 15 ప్రతిపాదనలు

- అంగీకరిస్తే నెల పాటు కాల్పుల విరమణ
- తిరస్కరించిన ఇరాన్, అమెరికాకు 8 షరతులు
- ఒప్పుకుంటేనే యుద్ధం ఆగుతుందని స్పష్టికరణ
- కొనసాగిన ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులు
- అబ్రహంలింకన్ యుద్ధ నౌకపై దాడి: ఇరాన్
- మందెబ్ జలసంధినీ మూసేస్తానని హెచ్చరిక



ఇస్లామాబాద్: పశ్చిమాసియా కల్లోలానికి తెర దించే దిశగా బుధవారం మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. యుద్ధాన్ని ఏదోలా ముగించే ప్రయత్నాల్లో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈ విషయమై ఇరాన్ ముందు 15 ప్రతిపాదనలుంచారు. వాటికి అంగీకరిస్తే తొలుత నెల రోజుల పాటు కాల్పుల విరమణకు సిద్ధమని పేర్కొన్నారు. కానీ వాటిని ఇరాన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.

మిగతా 2లో



# కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై

- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాజీనామా లేఖ.. నాలుగు దశాబ్దాల ప్రయాణానికి సెలవు
- రేవంత్‌రెడ్డి ప్లాన్ ప్రకారం పార్టీలో చేరి సీఎం అయ్యిండు
- పార్టీని సొంత ఆస్తిగా భావిస్తున్నాడు
- అడ్డొస్తే తొక్కుతా అంటున్నారు.. ఎంత మందిని తొక్కుతారు..?
- చంద్రబాబు, కేసీఆర్‌నే ఎదిరించా.. ఇక రేవంత్‌తోనే పోరాటం

**కార్యకర్తల సమావేశంలో జీవన్‌రెడ్డి**

2లో

# ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజం హబ్‌గా అభివృద్ధి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# పాకిస్తాన్ "బ్రోకర్ దేశం", మనం కాదు..

మిడిల్ ఈస్ట్ సంక్షోభం నేపథ్యంలో ఈరోజు(బుధవారం) ఢిల్లీలో ఆల్ పార్టీ సమావేశం జరిగింది. ఇరాన్ యుద్ధం సమయంలో భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం, చమురు సంక్షోభం రాకుండా తీసుకుంటున్న చర్యలపై కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలకు తెలియజేసింది. అయితే, ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం "దళాల్ దేశం" కాదని స్పష్టం చేశారు. పాక్ మధ్యవర్తిత్వం గురించి ప్రతిపక్షాలు ప్రశ్నించిన తర్వాత, ఈ విమర్శలకు జైశంకర్ తనదైన శైలిలో చెక్ పెట్టారు. పాకిస్తాన్‌ను "బ్రోకర్ దేశం"గా అభివర్ణిస్తూ.. భారతదేశం ఎవరి మధ్య మధ్యవర్తిత్వం చేయదని చెప్పారు. భారత్ తన దేశ అవసరాలను మాత్రమే పట్టించుకుంటుందని ప్రభుత్వం సూటిగా చెప్పింది. ఇరాన్ యుద్ధాన్ని ఆపేందుకు ఇరాన్-యూఎస్ మధ్య పాకిస్తాన్ మధ్యవర్తిత్వం చేస్తుందనే వార్తల నేపథ్యంలో విదేశాంగ మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. పాక్ మధ్యవర్తిత్వం చేస్తుందనే వార్తలు వెలువడిన తర్వాత మోడీ సర్కార్‌పై కాంగ్రెస్‌తో సహా ఇతర ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. జైరాం రమేష్ వంటి వారు పాక్ మధ్యవర్తిత్వం చేస్తుంది, ఇండియా ఆ పని కూడా చేయలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. ఇరాన్ అమెరికా మధ్య చర్చలకు ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈరోజు జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన వహించారు. ఇందులో హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి,విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి పాల్గొన్నారు. ప్రతిపక్షాలైన బీజేడీ నుంచి సస్మిత్ పాత్రా, జేడీయూ నుంచి లల్లన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నుంచి ధర్మేంద్ర యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ హాజరయ్యారు.

# మంగళగిరిలో ఘనంగా రామాలయ పునఃప్రతిష్ఠ..

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణానికి తనవంతుగా రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రామతీర్థం గిరిప్రదక్షిణ మార్గాన్ని వర్చువల్ గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం..!

(మొదటి పేజీ తరువాయి)

కూడలి నుంచి నీలాచలం కొండ వరకు సుమారు 3.70 కిలోమీటర్ల మేర ఈ గిరిప్రదక్షిణ మార్గాన్ని నిర్మించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రూ.3.40 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. శ్రీరామ నవమికి ముందే భక్తులకు ఈ మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. గతంలో రామతీర్థం గిరి ప్రదక్షిణ మార్గం రాళ్లు, ముళ్లతో నిండిపోయి ఉండేది. అయినప్పటికీ భక్తులు ఎంతో కష్టపడి ప్రదక్షిణ చేసేవారు. ఈ సమస్యలను స్థానిక ప్రజలు, ఎమ్మెల్యే లోకం మాధవి దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వం స్పందించి, మార్గాన్ని సౌకర్యవంతంగా మార్చింది.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. గత 20 నెలల్లో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, ఇతర నిధుల ద్వారా రూ.40 కోట్లకు పైగా వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 22 ప్రధాన ఆలయాలకు రోడ్డు సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. ఇప్పటికే శ్రీకాళహస్తి ఆలయం గిరిప్రదక్షిణ మార్గాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామని, అలాగే కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గానికి రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు.

# పెట్రోల్ కొరత..



(మొదటి పేజీ తరువాయి)

మూడురోజులుగా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులుతీరి కన్పిస్తున్నారు. గంటలకొద్దీ పడిగాపులు పడుతున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు కిక్కిరిసి ఉంటున్నాయి. కొన్ని బంకులు నిరాటంకంగా పని చేస్తుంటే.. కొన్నిచోట్ల మాత్రం బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కన్పిస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం, చమురు, సహజ వాయువుల కొరత వార్తల నేపథ్యంలో ఈ నో స్టాక్ బోర్డులు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాహనదారులు అవసరం ఉన్నా, లేకపోయినా డీజిల్, పెట్రోల్ ట్యాంక్ నిండా నింపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఏరోజు కారోజు ఇంధనం నింపుకునే క్యాబ్ డ్రైవర్లు, ఇతర గిగ్ వర్కర్లు, సామాన్య ప్రజలు కూడా ఎంతో కొంత అదనంగా ట్యాంకు నింపుకోవాలని చూస్తుండటంతో తెరిచి ఉన్న బంకుల వద్ద క్యూలు పెరిగిపోతున్నాయి. కొందరు సీసాలు, పెద్దపెద్ద క్యాన్లు, డ్రమ్ముల్లో సైతం ఇంధనం నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని బంకులు మూతపడి కన్పిస్తుండటంతో వాహనదారుల్లో ఆందోళన రెట్టింపవుతోంది. బంకులు మూత పడి ఉండటానికి 'నో క్రెడిట్' సమస్య ప్రధాన కారణమని తెలుస్తుండగా..ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీల ప్రకటనలను పట్టించుకోకుండా ప్రజలు ఎక్కడ పెట్రోల్, డీజిల్ దొరుకుతోందో తెలుసుకొని మరీ కొనుగోళ్లు చేస్తుండటంతో తెరిచి ఉన్న బంకులు కిక్కిరిసిపోయి కన్పిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో యుద్ధం ఎప్పుడో మొదలైనా..సోమవారం సాయంత్రం నుంచే బంకుల వద్ద డీజిల్, పెట్రోల్ కోసం వాహనదారులు క్యూలు కట్టడం ప్రారంభించారు. ఆ ఫొటోలు టీవీలు, సోషల్ మీడియాలో ప్రసారం కావడంతో చమురు కొరతపై భయాందోళనలు మొదలయ్యాయి. బంకులన్నీ వాహనదారులతో నిండిపోవడం మొదలయ్యింది. మంగళ, బుధవారాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది.

ఇంధన కంపెనీల లెక్కల ప్రకారం రాష్ట్రంలోని సుమారు 3,600 పెట్రోల్ బంకులకు సాధారణంగా రోజుకు సగటున 13,752 కిలోలీటర్ల ఇంధనం అవసరం ఉంటుంది. తదనుగుణంగా ఆయిల్ కంపెనీలు సగటున 14,729 కిలోలీటర్లు సరఫరా చేసేవి. కానీ ప్రస్తుతం డిమాండ్ ఒక్కసారిగా 17,246 కిలోలీటర్లకు చేరింది. దీనికి అనుగుణంగా ఆయిల్ కంపెనీలు కూడా సరఫరాను 17,898 కిలోలీటర్లకు పెంచినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కానీ ఇప్పటికీ కొన్ని బంకులు నోస్టాక్ బోర్డులతో మూతపడి కన్పిస్తున్నాయి. మరికొన్ని బంకులు వాహనాలతో కిక్కిరిసి ఉంటున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల్లో రెట్టింపు స్థాయిలో పెట్రోల్ విక్రయాలు పెరిగినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం విక్రయాలు జరగ్గా, 23న ఇది రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుంది.

# ఏప్రిల్ మొదటి వారంలో 1.12 లక్షల ఇళ్లిస్తాం

హైదరాబాద్: పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా భావించే సొంతింటి కలను పెద్ద ఎత్తున నిజం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన హయాంలోనే అత్యధికంగా 21 లక్షల ఇళ్లు పేదలకు కట్టించారని తెలిపారు. తిరిగి తమ ప్రభుత్వమే ఈ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తోందని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్ తదితరులు లేవనెత్తిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అంశం సుదీర్ఘ చర్చకు దారితీసింది. అధికార, విపక్ష సభ్యులు ఈ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. వీటన్నింటికీ మంత్రి పొంగులేటి బదులిచ్చారు. పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని తాము ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో దీనికే ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారానికి 1.12 లక్షల ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణం, పంపిణీ పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2,31,206 ఇళ్లు మంజూరు చేశారని, వీటిల్లో 1,62,936 ఇళ్లు కొన్ని మౌలిక వసతులు మినహా పూర్తయినట్టు తెలిపారు. నాణ్యత విషయంలో వచ్చిన ఆరోపణలపై థర్డ్ పార్టీ విచారణ జరుగుతోందని, నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిద్వారా వచ్చే సందేహాలను వెంటనే నివృత్తి చేస్తామన్నారు.

**లబ్ధిదారులు నివాసం ఉండడం లేదు**

ఇళ్లు కేటాయించినా, చాలాచోట్ల లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని మంత్రి తెలిపారు. అధికారులతో దీనిపై ఇటీవల సమీక్షించినట్లు చెప్పారు. దీనిపై 6,500 మందికి నోటీసులిస్తే, 4,500 మంది మాత్రమే స్పందించారని వెల్లడించారు. మరో రెండు నెలల్లో లబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లకపోతే, ఆ ఇళ్లను అర్హులైన ఇతరులకు కేటాయిస్తామన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే కేటాయించిన 12 వేల ఇళ్లలోకి లబ్ధిదారులు వెళ్లలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన ఇళ్లను కూడా లబ్ధిదారులకు కేటాయిస్తామని, పాత కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే ఇతరులకు అప్పగిస్తామని వెల్లడించారు.

# కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై

జగిత్యాల: కాంగ్రెస్‌లో నాలుగు దశాబ్దాలపాటు ఉన్న మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. బుధవారం జగిత్యాల జిల్లాకేంద్రంలోని బండారి గార్డెన్స్‌లో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య రాజీనామా చేశారు. ఆ లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ తనదనే ధోరణిలో రేవంత్ మాట్లాడుతున్నారని, అడ్డొస్తే తొక్కుతా అంటున్నారని, ఎంతమందిని తొక్కుతారని ప్రశ్నించారు. ఏదో ఒకరోజు అందుకు ముగింపు తప్పదన్నారు. ఆ ముగింపు జగిత్యాల నుంచే ప్రారంభమవుతుందన్నారు. తాను ఎదగకుండా అణగదొక్కాలన్నదే రేవంత్‌రెడ్డి ఆలోచన అని, అయినప్పటికీ ఎదిరించి పోరాటం చేయడం తనకేం కొత్త కాదని తెలిపారు. కేసీఆర్, చంద్రబాబు వంటి వారితోనే పోరాటం చేశానని, ఇక నుంచి రేవంత్‌పైనే తన పోరాటమని వ్యాఖ్యానించారు. రేవంత్‌కు ఎదిరించే వారు వద్దని, రాహుల్‌గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వారిని అణగదొక్కుతున్నారని జీవన్‌రెడ్డి చెప్పారు. నేను 1984లో కాంగ్రెస్‌లో చేరిన. పార్టీతో నాకు 40 ఏళ్ల అనుబంధం ఉంది. అలాంటి అనుబంధాన్ని వదులుకోవాలని ఎవరూ కోరుకోరు. జరిగిన అవమానాలతో విధిలేని పరిస్థితుల్లో పార్టీని వీడుతున్నా. స్థానిక సంస్థల్లో ఒక సమయంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రాకపోతే ఒంటరిగా గెలిపించా. కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన వారికే మళ్లీ పార్టీలో స్థానం కల్పించారు. విధిలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని, మీ హక్కులకు భంగం కలగనివ్వబోమని కేసీ వేణుగోపాల్, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ ఇచ్చారు. అయినప్పటికీ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకంలో జాప్యం చేశారు. దశాబ్దాలుగా అండగా నిలిచిన ఓ నాయకుడిని అతిదారుణంగా చంపితే సీఎం కనీసం మందలించలేదు. బీఆర్ఎస్ పాలనలో అరాచకం చేసిన పోలీసు యంత్రాంగాన్నే మళ్లీ తీసుకొచ్చారు. అసలు వేం నరేందర్‌రెడ్డి ఎవరు..? ఆయన పార్టీకి ఏం చేశారు..? చిన్నారెడ్డి వంటి సీనియర్ నాయకులకు జరిగిన అన్యాయానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకొచ్చారు. సీనియర్లను గౌరవించడం లేదు. అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు. వేం నరేందర్‌రెడ్డి ప్రభుత్వానికి ఏం సలహాలు ఇచ్చారో చెప్పాలి.

# ఇరాన్‌కు అమెరికా 15 ప్రతిపాదనలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా అణు, క్షిపణి కార్యకలాపాలను కట్టిపెట్టడం, హార్మూజ్‌పై పెత్తనాన్ని వదులుకోవడం, హెజ్బొల్లా వంటి సాయుధ గ్రూపులకు ఆర్థిక, ఆయుధ సాయం నిలిపివేత వంటి షరతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకారం కాదని కుండబద్దలు కొట్టింది. హార్మూజ్‌పై తన సార్వాకమాధికారాన్ని గుర్తించాల్సిందేనని డిమాండ్ చేసింది. "మాపై ఇంకెప్పుడూ యుద్ధానికి దిగరాదు. ఆర్థిక తదితర ఆంక్షలను పూర్తిగా ఎత్తేయాలి. మా నేతలు, సైనికాధికారుల హత్యలను మానుకోవాలి"అంటూ అమెరికాకు 8 షరతులు విధించింది! గల్ఫ్ నుంచి అమెరికా బలగాలన్నీ వైదొలగాలని కూడా స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులు బుధవారం కూడా తీవ్ర స్థాయిలో కొనసాగాయి. గల్ఫ్ దేశాలపై కూడా ఇరాన్ డ్రోన్ దాడులను కొనసాగించింది. అమెరికా కూడా మరో 5,000 మంది మెరైన్లు, 1,000 మంది సైనికులను గల్ఫ్ ప్రాంతానికి తరలిస్తోంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలను చర్చలకు ఒప్పించేందుకు పలు దేశాలు ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదన పట్ల ఇజ్రాయెల్ విస్మయం వెలిబుచ్చింది. ఇరాన్ పూర్తిగా కాళ్లబేరానికి వచ్చేదాకా దాడులు కొనసాగించాలని అభిప్రాయపడింది. మరోవైపు పశ్చిమాసియాలో కాల్పుల విరమణ యత్నాలకు ఈజిప్ట్, టర్కీ కూడా ముందుకొచ్చాయి. అమెరికా, ఇరాన్ నడుమ చర్చల దిశగా పలు దేశాలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇరుదేశాలు అంగీకరిస్తే వాటి నడుమ ద్వైపాక్షిక చర్చలకు వేదికగా నిలిచేందుకు పాకిస్తాన్ సిద్ధమని ఆ దేశ ప్రధాని షహబాజ్ షరీఫ్ పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా తన 15 షరతులను పాక్ ద్వారానే ఇరాన్‌కు అందజేసినట్టు న్యూయార్క్ టైమ్స్ వార్తా సంస్థ పేర్కొంది. అయితే వాటిని పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు ఇరాన్ ఉన్నతాధికారిని ఉటంకిస్తూ ఆ దేశ ప్రభుత్వ టీవీ చానల్ ప్రకటించింది. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించాల్సింది ఇరానే తప్ప ట్రంప్ కాదంటూ మండిపడింది. అంతేగాక ఇరాన్ కూడా 8 షరతులతో కూడిన తమ ప్రతిపాదనలను వాటన్నింటికీ అంగీకరిస్తేనే యుద్ధానికి తెర దించడంపై నిర్ణయం తీసుకుంటామంటూ కుండబద్దలు కొట్టింది. అమెరికాతో నేరుగా చర్చలు జరగడం లేదని పునరుద్ఘాటించింది. గల్ఫ్, పరిసర దేశాల మంత్రులు తదితరులు తమతో మాట్లాడుతున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి చెప్పుకొచ్చారు. అమెరికాతో ప్రత్యక్ష చర్చలు మాత్రం అబద్ధమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బఘెర్ ఖలీబాఫ్ అన్నారు. ట్రంప్ మాత్రం చర్చలు కొనసాగుతున్నాయని చెప్పుకొ చ్చారు. పశ్చిమాసియాలో అమెరికా ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు జెరెద్ కుష్నర్‌తో పాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా వాటిలో పాల్గొంటున్నట్టు వైట్‌హౌస్‌లో మీడియాకు వెల్లడించారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ..

తెలంగాణ రాజకీయ యవనికపై మరో కీలక అంకం మొదలుకాబోతోంది. కల్వకుంట్ల కవిత మార్చి 27న కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు సమాచారం. శ్రీరామనవమి పర్వదినాన ఉదయం 8 గంటలకు ఆమె తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, కవిత తనకంటూ ఒక ప్రత్యేక రాజకీయ ముద్ర వేసుకోవాలని భావిస్తున్నారు. తెలంగాణ జాగృతి ద్వారా సాంస్కృతిక ఉద్యమాన్ని నడిపిన ఆమె, ఇప్పుడు నేరుగా కొత్త పార్టీ ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకోవడం వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉందనే చెప్పాలి. తన మెట్టినిల్లు నుంచే పార్టీ పేరు, జెండా, గుర్తు , విధివిధానాలను ప్రకటించనున్నట్లు సమాచారం. ఇది మహిళా ఓటర్లను.. స్థానిక సెంటిమెంటును ఆకట్టుకునే ప్రయత్నంగా భావించవచ్చు. మార్చి 27న ఆమె తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ప్రకటించనుండటంతో, ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లల్లో అలజడి మొదలైంది. తెలంగాణ సమాజంలో తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకున్న కవిత, ఈ కొత్త రాజకీయ ప్రయాణంలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కోబోతున్నారో చూడాలి. ముఖ్యంగా తెలంగాణ సెంటిమెంట్ , అభివృద్ధి అంశాలను ఆమె కొత్త పార్టీ ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## ఏఐటీయూసీ కర్నూలు జిల్లా ఆలూరు లో జరిగే 21వ మహాసభ జయప్రదం చేయండి సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల...

**వెల్దుర్తి మార్చి 25( వజ్రభారతి ) :** ఏఐటీయూసీ కార్యాలయంలో మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు కె ఏసయ్య ఆధ్వర్యంలోసమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా భవన నిర్మాణ కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య హాజరై వాల్ పోస్టర్లు విడుదల చేసినారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు భవన నిర్మాణ ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ చిన్న వ్యాపారస్తుల సంఘం హమాలిమార్కెట్ సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది. ఏఐటీయూసీ వెల్దుర్తి ప్రధాన కార్యదర్శి బి మాధవ స్వామి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యకర్తల ఉన్న సమస్యలపై పోరాడుతూ ఎప్పుడు కార్యకర్తలకు అందుబాటులో ఉండే ఏఐటీయూసీ ఎప్పుడు ముందుండి పోరాటం చేసే సంఘం ఏఐటియుసి కాబట్టి మనము. ఈసంఘానికి మన సంఘముగా భావించి ఆలూరులో జరిగే ఏఐటీయూసీ 21వ జిల్లా మహాసభలు చేయాలని కార్యకర్తలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు సీనియర్ ఏఐటియుసి నాయకులు హరిప్రసాద్ కోకిల నాగరాజు రామాంజనేయులు చిన్నమాదులు మినీ ఆటో స్టాండ్ వెల్దుర్తి మండల వివిధ ఆటో స్టాండ్ డ్రైవర్లు మొదలవారు పాల్గొన్నారు .

## ఏప్రియల్ 1 న అయ్యప్ప స్వామి జయంతి

**తాళ్లపూడి, వజ్ర భారతి మార్చి 25:** మండల కేంద్రమైన తాళ్లపూడి లో వేంచేసివున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో ఏప్రిల్ 1 న శ్రీ అయ్యప్ప స్వామి (కేరళ కాలెండర్ ప్రకారం జన్మదినం) జయంతి ని గురుస్వామి సింహాద్రి జనార్దన్ సూచనలతో అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది . గోదావరి నది నుండి స్వామిని ఊరేగింపుగా తీసుకువచ్చి, కందుకూరి భాస్కర మూర్తి ఆధ్వర్యంలో మహాన్యాసపూర్వక అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు, అదే రోజున మహా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు . ఈ మేరకు బుధవారం ఆలయం లో జయంతి కార్యక్రమాల కర పత్రికను విడుదల చేసారు. అర్చకులు రత్నజీ , భక్త బృందం ఉప్పు కేదార్, కిరణ్, కె. నాయుడు, నీలి శ్రీను, కొమ్మిరెడ్డి నారాయణ, బ్యాంక్ సత్య నారాయణ, సిద్ధం శెట్టి బాలాజీ, మైగాపుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒమ్మంగి గ్రామంలో మురళీరాజు పర్యటన





**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** మండలంలో ఒమ్మంగి గ్రామంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు పెట్రోల్ బంక్ ఎదురుగా బాబు కాలనీ నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాములు రామాలయం పునర్నిర్మాణ,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని సీతారాముల వారిని దర్శించుకుని ఆలయ కమిటీ వారికి 1లక్ష రూపాయలు విరాళాన్నిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,రామిశెట్టి దొరబాబు,ముమ్మిడి వీరబాబు,తోలేటి శేఖర్,గంట లచ్చబాబు(బుజ్జి),సుంకర తమ్మారావు,గంట చిట్టిబాబు,దేశెట్టి దుర్గాప్రసాద్,ఓరుగంటి వెంకన్నబాబు,గొర్ల తాతబాబు,నార్లంక వెంకన్నబాబు,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొంతంగి గ్రామంలో పర్యటించిన ముద్రగడ....

### కొత్తంగి గ్రామంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మార్చి :- 25 :**ఈరోజు శంఖవరం మండలం, కొత్తంగి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయ పునఃప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో లిప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు లి పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శంకవరం మండల వైసిపి అధ్యక్షులు నరాల శ్రీనివాస్ యాదవ్ దూళ్ళ శివ గింజల కొండబాబు తోట రాంబాబు ఈగల గంగ కోన బాబ్జి ఈగల రవి బంకు శ్రీను , స్థానిక వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తుగ్గలి మండలంలోని సర్పంచ్‌లకు ఘన సన్మాన సభ



**తుగ్గలి మార్చి 25 (వజ్రభారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని సర్పంచ్‌లకు అట్టహాసంగా అభినందన సభ నిర్వహించారు. సర్పంచ్‌లు హాజరై ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 2తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మరియు ఎంపీపీ ఆర్ ,రామంజమ్మ తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్లను ఘనంగా సన్మానించారు, ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధికి కృషి చేసిన ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ ఈ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాట్లాడుతూ సర్పంచ్‌లు అధికారానికి కాదు, అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారని అన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, నిర్మించడం ద్వారా గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేశామని తెలిపారు. సర్పంచ్‌ల సహకారం లేకుండా ఈ అభివృద్ధి సాధ్యమయ్యేది కాదని, వారి సేవలను తరతరాలు గుర్తుంచుకుంటాయని తెలిపారు. సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరించారని, గ్రామాల్లో ప్రజలతో ఒక కుటుంబంలా మమేకమై పనిచేశారని పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ,మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థలో సర్పంచ్ స్థానానికి ప్రత్యేక గౌరవం ఉందన్నారు. గ్రామాల్లో కనిపిస్తున్న అభివృద్ధి సర్పంచ్‌ల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వ మోహన్, ఈ ఓ ఆర్ డి శ్రీహరి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదేళ్ల పాటు ప్రజాసేవలో విశిష్ట సేవలందించిన సర్పంచ్‌లను ఘనంగా సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### బీఎస్పీ నేత జుత్తుక నాగేశ్వరరావు తీవ్ర విమర్శ

### ఆర్టికల్ 15, 25 ఉల్లంఘన ఆరోపణలు

### కేంద్రం పునర్విచారణకు ముందుకు రావాలని డిమాండ్




**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** కాకినాడ జిల్లా జగ్గంపేటలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో దళిత క్రైస్తవులపై ఇటీవల వెలువడిన సుప్రీంకోర్టు తీర్పును బహుజన సమాజ్ పార్టీ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుక నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాజా తీర్పు భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం ఆధారంగా వివక్షత చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుండగా, ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కును కల్పిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో, ఒక వ్యక్తి మతమార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పుపై వెంటనే స్పందించి, సుప్రీంకోర్టులో పునర్విచారణ కోసం అప్పీలు దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొంటూ, ఈ విషయంలో కేంద్రం మౌనం వహించకూడదని అన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా లభించే రక్షణలు దళిత క్రైస్తవులకు అందకపోవడం వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ కేజీ బాలకృష్ణ కమిటీ నివేదిక ఇప్పటికీ వెలువడకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, దీనిని ఒక పెద్ద కుట్రగా భావించాల్సిన అవసరం ఉందని ఆయన ఆరోపించారు. అలాగే, ప్రతి గ్రామంలో నాయకులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని బైబిల్ వాక్యాలు చదువుతున్న సందర్భాల్లో, ఈ తీర్పు వారందరికీ కూడా వర్తించే పరిస్థితి ఏర్పడుతుం దని ఆయన వ్యాఖ్యానించా రు. దళితులు, క్రైస్తవులు, సిక్కులు, ముస్లింలు వంటి అన్ని వర్గాల మనోభావాలను గౌరవించే విధంగా నిర్ణయాలు ఉండాలని, ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం: రూరల్ ఎమ్మెల్యే నానాజీ

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** ఆపత్కాలంలో వచ్చిన ఆపద కు అండగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటుందని ప్రజలందరి ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా నియోజకవర్గం లో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని సమానంగానే చూస్తున్నామని, సేవలు అందించే విషయంలో అలాగే, ఆపదని వచ్చిన వారికి వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తగిన సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందని దీనిని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈరోజు తిమ్మాపురం గ్రామానికి చెందిన సవరం దాసు కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఐదు లక్షల రూపాయలు, అలాగే సూర్యారావుపేట గ్రామానికి చెందిన వారికి లక్ష రూపాయలు, చెక్కులు అందించడం జరిగింది. జరిగింది



## పారేపల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ముద్రగడ

**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధ, స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** ఏలేశ్వరం నగర పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు బుధవారం పర్యటించారు. పట్టణంలోని 7వ వార్డుకు చెందిన పారేపల్లి వీరభద్రరావు ఇటీవల మృతి చెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు వీరభద్రరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సామంతుల సూర్యకుమార్,వాగు బలరాం,పైల విజయ్,ముద్రగడ వీరేంద్ర,కోరాడ ప్రసాద్,సుంకర రాంబాబు,గోళ్ళ నాగేశ్వరరావు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చూసిన కనులదే భాగ్యం.. తూలగిరి శ్రీ సీతారాముల ప్రాణ ప్రతిష్ట వేడుక

చిన జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్ట మహోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూ

10 వేల మందికి పైగా అన్నదానం



**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్రగిరి కొండపై నూతనంగా నిర్మించిన తూలగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారాముల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీతానగరం ఆశ్రమాధిపతి త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం చేపట్టారు. అలాగే ఉప ఆలయాలు,ధ్వజ స్థంభ ప్రతిష్ట,ఆలయ శిఖర కలశ ప్రతిష్ట భక్త జనం మధ్య కన్నుల పండుగగా జరిగాయి. సీతారామచంద్ర స్వామి దర్శనార్థం భక్తులు ఆలయానికి పోటెత్తారు. శ్రీరామ సంకీర్తనతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ ప్రాంగణంలో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి చెప్పిన ప్రవచనాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి దర్శనానికి వచ్చిన సుమారు 10 వేల మందికి పైగా భక్తులకు కమిటీ సభ్యులు భారీ అన్న ప్రసాద వితరణ చేశారు. పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావడంతో నరేంద్ర గిరి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో మారుమోగింది.





## శ్రీకృష్ణ ఆలయ కమిటీ కి 20.000/- లు విరాళంగా ఇచ్చిన ముదునూరి మురళీకృష్ణంరాజు

**శంకవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మార్చి :- 25 :** శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ కృష్ణ ఆలయం ధ్వజస్థంబ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని శ్రీకృష్ణ స్వామి వారి దర్శనం చేసుకుని అన్నదాన కార్యక్రమానికి నిమిత్తం రూ. 20,000 /- రూపాయలు విరాళం ను ఆలయ కమిటీ వారికి అందజేసిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గింజల కొండబాబు ,ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ , కాకినాడ జిల్లా అంగన్వాడి విభాగం పద్మావతి ,దూళ్ళ శివ బత్తుల శివ ,తోట రాంబాబు ,గింజల బాబురావు ,ఈగల గంగా ,కొత్తపల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోన బాబ్జి , డాక్టర్ యడ్ల సత్యనారాయణ ,ప్రత్తిపాడు ఎంపిటిసి సేంద్రిపు భాస్కర్ రావు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,గోనగల అజయ్ ,దాడి పుత్తయ్య ,తూపాటి బాబ్జి ,తూపాటి మణికంఠ ,తిమ్మిశెట్టి రాజా ,మద్రి సుబ్బారావు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శిక్షణా తరగతుల్లో పనసపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్



**సామర్లకోట,వజ్రభారతి,ప్రతినిధ,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు సంబంధించి మంగళగిరిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి పెద్దాపురం నియోజకవర్గం నుండి సామర్లకోట మండలం పనసపాడు గ్రామం నుండి సర్పంచ్ హాజరయ్యారు . రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాలలో ప్రజల్లో సభ్యత్వాలు నమోదు పరిపాలన అంశాలు ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలి అనే అంశాలపై తర్ఫీది ఇచ్చినట్టుగా ఈ సందర్భంగా సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తెలియజేశారు.

## పరిశ్రమలకు అనుమతులపై ఆలస్యం చేయద్దు

**జిల్లా పారిశ్రామిక అనుమతులు ప్రోత్సాహక కమిటీ (డిఐఈపీసీ ) సమీక్షా సమావేశం నిర్వాహించెన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

పుట్టపర్తి,వజ్ర భారతి మార్చి 25:–పరిశ్రమలకు అనుమతుల మంజూరు విషయంలో ఆలస్యం చేయద్దని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను సూచించారు.బుధవారం కలెక్టరేట్లోనీ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు,జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక అనుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపీసీ ) సమీక్షా సమావేశం నిర్వహించారు.వివిధ శాఖల ద్వారా పరిశ్రమలకు రావలసిన అనుమతులను ఎటువంటి ఆలస్యం లేకుండా,వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గత ఏడాది విశాఖపట్నం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల పురోగతిని సమీక్షించారు.ఆ పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూకేటాయింపులు,ఇతర సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా వ్యర్థ పదార్థాలను ఉపయోగించి,కొత్త ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.పారిశ్రామిక పాలసీ ద్వారా దరఖాస్తు చేసుకున్న 15 పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడి,వడ్డీ రాయితీలను మంజూరు చేశారు.పీఎంఈజీపి, పీఎం విశ్వకర్మ పథకాల పురోగతిని సమీక్షించారు.పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు వెంటనే పనిముట్ల కిట్లను అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎం) రమణయ్య,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ (జి.ఎం. డిఐసీ)నాగరాజు,ఏపీఐఐసీ డిజిఎం శ్రీకాంతమ్మ,ఏపీ అధికారులు,డీపీవో సత్యనారాయణ తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## బాలికల రక్షణ - బాలల హింసా రహిత గ్రామ రూపకల్పనే మా లక్ష్యం







**తాడేపల్లి,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిస్టర్ నీరజ ఆద్వర్యంలోబుధవారం ఉదయం తాడేపల్లి మండలం ప్రాతూరు గ్రామ సచివాలయం నందు గ్రామ స్థాయి బాలల రక్షణ, పరిరక్షణా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిస్టర్ నీరజ మాట్లాడుతూ బాలబాలికల రక్షణ,వారి అభివృద్ధి కోసం పని చేయుటలో మా సంస్థ ఎప్పుడు ముందుంటుందని తాడేపల్లి మండలం తో పాటు మంగళగిరి,పెదకాకాని, తుళ్ళూరు ఈ నాలుగు మండలాలలో కూడా బాలల హక్కుల గురించి, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, సమాజం లో ఆడపిల్లల పై జరిగే లైంగిక దాడులు, వేధింపుల నుండి రక్షించ బడటానికి ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు , చట్టాల గురించి ముక్యంగా ఈ రోజులలో చిన్నపెద్దా తేడా లేకుండా తెలియకుండా అందరూ మోస గించబడుతూ ఆర్దికంగా నష్ట పోతున్నటువంటి సైబర్ దాడుల గురించి చైతన్యం కల్పిస్తున్నాం అని మన తాడేపల్లి మండలం లోని 11 గ్రామాలలో మా సంస్థ ముక్యంగా పిల్లల కోసం పని చేస్తున్నాం అని ఈరోజు మన ప్రాతూరు గ్రామంలో బాలల రక్షణ కమిటీ ఏర్పాటు చేయటం ఈ మంచి కార్యక్రమానికి మీరందరూ కలిసి రావటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.తర్వాత గ్రామ సచివాలయం సెక్రటరీ జే.అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజ భవిష్యత్తు తరాల నిర్మాణ, రేపటి తరం పౌరులైన బాలల అభివృద్ధి కోసం ఇలాంటి ఒక కమిటీ ఏర్పాటు చేయటం చాలా మంచి ఉద్దేశం ఇందులో ప్రభుత్వాన్ని కూడా కలుపుకొని పోవటం అనే ఆలోచన చాలా మంచి విషయం అని మన ప్రాతూరు గ్రామంలోని పిల్లల కోసం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ తో పాటు మనమందరం కలసి ఈ కమిటీలో సభ్యులుగా ఉండి మన గ్రామాన్ని బాలల హింసా రహిత, బాలల స్నేహ గ్రామంగా తయారు చేద్దాం అని ప్రతిజ్ఞ చేయించటం జరిగినది. తరువాత అత్తోట పోతురాజు సంస్థ సిబ్బంది మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా నిర్లక్ష్యానికి, హింసకు,దోపిడికి గురయ్యేది పిల్లలే అటువంటి పిల్లల ప్రాధమిక హక్కులు పొందుకోలేక పోవటానికి ఉన్న ప్రతీ అడ్డంకి తొలగించాలని సమాజంలో పిల్లల పాత్ర సంక్లిష్టమైనది అయినా సమాజం లో పెద్దల సామూహిక నిర్ణయం ద్వారా ఏ పనిఅయిన జరుగుతుంది అని అయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలు మరియు యువత సమాజంలో చురుకైన భాగస్వాములుగా ఉండాలనే మరియు తమ గొంతును వినిపించాలనే తమ కోరికను ప్రదర్శిస్తూనే ఉండాలనేదే మా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అని సమాజ భవిష్యత్తుకైనా పిల్లలే అత్యంత కీలకమైన వనరు, వారి శ్రేయస్సు, అభివృద్ధి మరియు విద్య అనేవి సమాజాలు, దేశాల గమనాన్ని నిర్దేశించే ప్రాథమిక ప్రాధాన్యతలు అని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలు అరవపల్లి శ్రీనివాస్ హాజరై చాలా మంచి కార్యక్రమం పిల్లల కోసం మీరు మీ సంస్థ ద్వారా చేస్తున్నది అని మా సహాయ సహకారం ఎప్పుడూ ఉంటుంది అని నూతన గ్రామ బాలల సరక్షణ కమిటిని అభినందించారు ఈ కార్యక్రమంలో సచివాలయం,హెల్త్ డిపార్ట్మెంట్,గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్స్ ,గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు పెద్దిపాగ అనిల్ కుమార్, సచివాలయం సిబ్బంది స్థానిక ఆషా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలను స్వేచ్ఛ గా ఎదగనిద్దాం - ఆడ పిల్లలను కాపాడుకుందాం





**తుళ్ళూరు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా బుధవారం సాయంత్రం తుళ్ళూరు మండలం అబ్బరాజు పాలెం గ్రామంలో ఉన్న ఝాన్సీలక్ష్మీ భాయ్ కిషోర బాలికల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆడపిల్లలకు జీవన నైపుణ్యాల గురించి, కెరీర్ గైడెన్స్ మరియు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్ నీరజ మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు అంటే దైనందిన జీవితంలోని సవాళ్లను, సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన సానుకూల ప్రవర్తన మరియు సామర్థ్యాలు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, స్వీయ అవగాహన, సమస్య పరిష్కారం, నిర్ణయం తీసుకోవడం, భావప్రసార నైపుణ్యాలు మరియు సానుభూతి వంటి పది ముఖ్యమైన నైపుణ్యాలు వ్యక్తిగత ఎదుగుదలకు, ఒత్తిడిని అధిగమించడానికి మరియు సామాజిక సంబంధాలను మెరుగుపరచడానికి ఎంతగానో తోడ్పడతాయి అని పది ముఖ్యమైన జీవన నైపుణ్యాలు ఏమనగాస్వీయ జాగృతీ, సమానుభూతి సృజనాత్మక ఆలోచన, సమస్యలను విశ్లేషించడం, నిర్ణయం తీసుకోవడం, సమస్య పరిష్కారం,భావప్రసారం స్పష్టంగా మాట్లాడటం,పరస్పర సంబంధ నైపుణ్యాలు ఇతరులతో సత్సంబంధాలు మెరుగుపరచు కోవటం భావోద్వేగాల నిర్వహణ కోపం, బాధలను నియంత్రించడం. ఒత్తిడిని తట్టుకోవడం లాంటివి అలవరచుకోవాలి అని తెలిపారు. తరువాత పెద్దిపాగ అనీల్ కుమార్ మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ అనేది ఒకవ్యక్తి తన ఆసక్తులు, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వానికి తగిన వృత్తిని ఎంచుకోవడానికి నిపుణులచే అందించబడే మార్గదర్శకత్వం అని ఇది సరైన చదువును ఎంచుకోవడం, లక్ష్యాలను నిర్దేశించుకోవడం మరియు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను అర్థం చేసుకోవడంలో ఎంతో సహాయపడుతుంది.అని తెలిపారు.తరువాత అత్తోట పోతురాజు మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరికి మొబైల్ మొబైల్ ఫోన్ ఒక నిత్య అవసరంగా జీవితంలో ఒక భాగమై ఉందని, తెలిసి తెలియక చాలా మంది ఈ సైబర్ క్రైమ్ దాడికి గురై ఆర్దికంగా నష్ట పోతున్నారని అలా ఎవరైనా ఈ సైబర్ దాడులకు గురైతే 1930 ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ కి తెలియజేయాలని అన్నారు.

## అక్రమాలను అడ్డుకుంటే బెదిరింపులా?

**గొల్లప్రోలు బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆగ్రహం**

**రేషన్, గోవధ, మైనింగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**గొల్లప్రోలు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి, 25:-** అక్రమాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ నాయకులను అధికారులతో కలిసి బెదిరించడం తగదని గొల్లప్రోలు బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ మాఫియా, గోవధ మాఫియా, అక్రమ మైనింగ్, భూకబ్జాలు, కల్తీ ఆహారాల వంటి అక్రమాలను అరికట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ అక్రమాలపై చర్యలు తీసుకునేందుకు




ముందుకు వస్తే కొందరు అధికారులతో కలిసి బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. “బెదిరింపులు చేస్తే భయపడే వ్యక్తిని నేను కాదు. ఎటువంటి బెదిరింపులకు, తాటి ఆకుల చప్పుళ్లకు కూడా భయపడను. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తాను,” అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా మళ్లించడం, హిందువులు పవిత్రంగా భావించే గోవులను అక్రమంగా తరలించడం వంటి చర్యలను తాము సహించబోమని తెలిపారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమిలో భాగంగా, బీజేపీ తరఫున నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని అక్రమాలను అరికట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు. స్థానిక అధికారులతో కలిసి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ఒత్తిళ్లకైనా లొంగకుండా ముందుకు సాగుతారని హెచ్చరించారు. అక్రమాలపై పోరాటం కొనసాగిస్తామని, ప్రజల హక్కుల కోసం ఎప్పటికీ వెనక్కి తగ్గబోమని చిట్టా మధు స్పష్టం చేశారు.

## రాష్ట్రాల్లో బయోమాస్,బయోగ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్రం ప్రాధాన్యం

**ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం**



**కాకినాడ,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,మార్చి,25:-**సాంప్రదాయ విద్యుత్తు వినియోగానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ బయో ఎనర్జీ' ప్రోగ్రాం ద్వారా రాష్ట్రాల్లో బయోమాస్, బయోగ్యాస్ తో పాటు వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్ తెలిపారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన బయోమాస్, బయోగ్యాస్ ప్రాజెక్టులు వివరాలు, కేటాయించిన నిధుల వివరాలపై బుధవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి బదులిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 111 బయోమాస్ ప్రాజెక్టులు, 79 వ్యర్ధాలనుండి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు మంజూరు చేయగా, ఇందులో ఆంధ్రప్రదేశ్ కు ఒక బయోమాస్ ప్రాజెక్ట్, 4 వ్యర్ధాలను విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, 88 చిన్న తరహా బయోగ్యాస్ ప్లాంట్లు మంజూరు చేయగా, అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యి అమల్లోకి వచ్చాయని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కు కు కేంద్ర ప్రభుత్వం బయోమాస్, వ్యర్ధాల నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు నిధులు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రీకారం.. ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు..

## లక్ష కు పైగా యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు..

**పోలవరం మార్చి 25 ( వజ్ర భారతి):** అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త యుగం ప్రారంభమైందని, యువతకు భారీగా ఉద్యోగాలు వచ్చేందుకు ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని ఏపీ ట్రైకర్ చైర్మన్, టిడిపి పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు అన్నారు. బుధవారం పోలవరం మండల కేంద్రంలో ఆయన నివాసం వద్ద మీడియా సమావేశంలో బోరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్సెలార్ మిట్టల్ , నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంట్కు శంకుస్థాపన జరగడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు.దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ఒక ప్రపంచస్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి



సోమవారం కేంద్రమంత్రి కుమారస్వామి,ఏపీ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారన్నారు.దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు 1 లక్ష 35 వేల 964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని కూటమి ప్రభుత్వం నిర్మించబోతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష కు పైగాఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి ,స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమల ద్వారా యువతకు దీర్ఘకాలిక అవకాశాలు ఏర్పడతాయి అన్నారు . కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే 6 లక్షల 30 వేలు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లా రాంబాబు,పోసి బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కోదండ రామ స్వామి ఆలయం ధ్వజ స్తంబం మరియు నవగ్రహ విగ్రహాలు, నాగ ప్రతిమల ప్రతిష్ట

**వెల్దుర్తి మార్చి 25 ( వజ్ర భారతి ) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సూదపల్లె గ్రామంలోని పురాతన కోదండ రామ స్వామి ఆలయం లో నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ట మరియు శివాలయంలో నవగ్రహ ప్రతిష్ట, మరియు లింగమయ్య కట్ట దగ్గర నాగ ప్రతిష్టలు నేడు సూదపల్లే గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో వేదపండితుల దిశానిర్దేశంలో,మంగళ వాయిద్యాలు, జై శ్రీరామ, నమః శివాయ నామ సంకీర్తనతో . వేదపండితులు, పీఠాధిపతుల ఆశిర్వచనంలతో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కోదండరామ స్వామి ఆలయ ధ్వజ ప్రతిష్ట , నవగ్రహ ప్రతిష్ఠ, నాగ ప్రతిష్టలు ఎంతో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వృషభ బండలాగుడు పోటీలు సూదెపల్లే గ్రామ పెద్దలు, దాతల సహకారంతో నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బల్లిపాడు కి విచ్చేసిన శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు



**తాళ్లపూడి, వజ్ర భారతి మార్చి 25:** తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన కొయ్య దుర్గారావు కు ఇటీవల మాతృ వియోగం జరిగిన నేపథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు బల్లిపాడు గ్రామానికి విచ్చేసి దుర్గా రావు తల్లి పాశాలమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. దుర్గారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ నేపథ్యం లోనే శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు రాక గురించి తెలుసుకున్న వైకాపా వర్గియులు, అభిమానులు, పలుగ్రామల నుండి నాయకులు అధిక సంఖ్యలో వచ్చి ఆయనను కలిశారు.

## డాక్టర్ ప్రవీణ్ పగడాల సేవలు, ఆశయాలు ఆదర్శనీయం




**పెనుమంత్ర, వజ్రభారతి, మార్చి 25.**ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆధ్యాత్మిక యువ క్రైస్తవ ప్రబోధకుడు డాక్టర్. ప్రవీణ్ పగడాల ఆశయాలు, సేవలు ఆదర్శనీయం అని నేటి సమాజంలోని యువతకు ముఖ్యమైనవని బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా పెనుగొండ నాయకులు జాన్ కుమార్ అన్నారు, మంగళవారం మండలంలోని వనంపల్లి గ్రామంలో జగనన్న కాలనీలో గల కార్మెల్ ఆధ్యాత్మిక కేంద్రంలో దివంగత డాక్టర్ పగడాల ప్రవీణ్ ఆదరణ, కూడిక బ్రదర్ గుత్తుల సాల్మన్ దొర ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పెనుమంత్ర మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు, క్రైస్తవ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల గొప్ప ఆకర్షణ కలిగిన ఒక విశేషమైన ప్రజానాయకుడని, ఆయన వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయినప్పటికీ, తన వద్ద వందలాది మందికి ఉపాధి కల్పిస్తూ ,క్రైస్తవ పండితుడిగా సేవ చేశారని మరియు సాక్షి అపాలజిటిక్స్ వ్యవస్థాపకుడుగా ఉండి ముఖ్యమైన టెలివిజన్ చానల్స్ లలో, బహిరంగ డిబేట్లో అన్ని ప్రధాన మతాల నాయకులతో బహిరంగ చర్చలు జరుపుతూ మానవ జీవితం విశ్లేషిస్తూ, భగవంతుడితో మానవుల సత్సంబంధాలపై వివరణలు ఇస్తూ సమాజంలో శాంతియుత వాతావరణానికి, అట్టడుగు వర్గాల జీవన సాఫల్యాన్ని పెంచే దిశగా కృషి చేశారన్నారు, ముఖ్యంగా ఆయన అనాధలు అణగారిన వర్గానికి సామాజిక సేవ చేసిన దయగల వ్యక్తి, దక్షిణ భారతదేశానికి చెందిన అటువంటి ప్రముఖ క్రైస్తవ పండితుడు 45 ఏళ్ల వయసులో ఆకస్మిక అనుమానస్పద మృతితో యావత్తు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లోని క్రైస్తవ సమాజం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనీ ప్రజలే కాకుండా యావత్ భారత దేశం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో హైదరాబాదులో జరిగిన పగడాల అంత్యక్రియలు పాల్గొనడం సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్ చర్చలలో ఒక అధ్యాయాన్నీ సృష్టించింది, అటువంటి జనాదరణ కలిగిన పగడాల ప్రవీణ్ క్రైస్తవ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమంత్ర మండల యూపీఏ దైవసేవకులు, అధ్యక్షులు మల్లిపూడి ప్రేమ్ కుమార్ , బిషప్ మోజెస్ , మేడిది సాల్మన్ రాజ్, క్రీస్తు దాసు, జాన్సన్, మికాయేల్, స్టీఫెన్, ప్రేమానందం,ఎలీషా,జోసెఫ్,రవి,పీస్ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చవ్వాకుల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవం లేదు గౌరవవేతనం లేదు

### మండల పరిషత్ సమావేశం లో ఎంపీపీ జొన్నకూటి




**తాళ్లపూడి, వజ్ర భారతి మార్చి 25:** మండలం లో దాదాపు 27 కి పైగా శాఖలు ఉన్నప్పటికీ మండల సర్వ సభ్య సమావేశానికి సైతం కేవలం 11 లేక 12 శాఖలు తప్ప మిగతా శాఖ ల అధికారులు ఎవ్వరూ హాజరు కాకపోవటాన్ని తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు తప్పు పట్టారు. సర్వసభ్య సమావేశం అంటే అధికారులకు గౌరవం లేదని, ప్రభుత్వానికి కూడా ప్రజా ప్రతి నిధులకు ప్రతి నెలా చెల్లించే గౌరవ వేతనం ఇవ్వాలన్న ఉద్దేశ్యం లేదని ఆయన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఆధికారులు హాజరవుతారని చెబితేనే మళ్ళీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ కు ఎంపీపీ తేల్చి చెప్పారు. మిగిలిన నెలల పరిపాలన కై ఎంపీటీసీల కు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు కానీ, గౌరవవేతనం విషయం లో ప్రభుత్వం చిత్త శుద్ధిగా వ్యవహరించ ట్లేదని గౌరవ వేతనం ఊసు ఎత్తటం లేదని ఆగ్రహించారు. గజ్జరం గ్రామ ఎంపీటీసీ గుంటి చిన్నబ్బాయి మాట్లాడుతూ, గౌరవ వేతనం రావటం లేదు అన్న విషయం పై ఎమ్మెల్యే ముప్పిడి కి గతంలో విన్నవించు కున్నామని గుర్తు చేశారు. మండల సర్వ సభ్య సమావేశం ఆద్యంతం సర్వ సాధారణం గా ముగిసింది. ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, తహసిల్దార్ లక్ష్మి లావణ్య, డిప్యూటి ఎంపీడీఓ వీరన్న, పలు గ్రామాల కాయదర్శులు , ఎంపీటీసీలు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలను ఖండించిన జనసేన నాయకులు

**కుకునూరు (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మార్చి 25:** కుకునూరు మండలంలోని కొన్ని పంచాయితీలలో ఏర్పాటు చేసిన జామాయిల్, జామ నర్సరీల వ్యవహారంపై పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అండతో అటవీ, రెవెన్యూ భూములను కబ్జా చేసి వ్యాపారం చేస్తున్నారంటూ ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రసారం చేసిన కథనాలను జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాపారం గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నదని, దీనిని ప్రస్తుత ఎమ్మెల్యేకు ఆపాదించడం అన్యాయమని వారు పేర్కొన్నారు. అసత్య ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి మరియు సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జనసేన నాయకులు కుకునూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ మాట్లాడుతూ, జామాయిల్ నర్సరీలకు ఎమ్మెల్యేకు సంబంధం ఉందని నిరూపించాలని సవాల్ విసిరారు. అవసరమైతే బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు.అసత్య కథనాలపై సంబంధిత మీడియా సంస్థ బహిరంగ క్షమాపణ కోరాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు మోదుంపురపు వెంకన్నబాబు, సీనియర్ నాయకులు చల్ల కోటేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ కె. సీతారామయ్య, వార్డ్ మెంబర్ గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మలకపల్లి సొసైటీ ద్వారా కొత్త ఆదాయ మార్గాలకు అన్వేషణ...

### అధ్యక్షులు జొన్నలుగడ్డ సుబ్బరాయ చౌదరి



**తాళ్లపూడి, వజ్ర భారతి మార్చి 25:** మలకపల్లి కో.ఆపరేటివ్ సొసైటీ ద్వారా ఎడ్యుకేషన్ లోన్ లను,ఆదాయ మార్గాల అయిన త్రాగు నీటి ఆర్వో ప్లాంట్ వంటి పథకాలు కొత్తగా ప్రవేశ పెట్టె ఆలోచన చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి సొసైటీ మహాజన సభ లో వెల్లడించారు. ఎడ్యుకేషన్ లోన్ వల్ల రైతు కుటుంబాలకు వారి పిల్లల చదువుల్లో కూడా సహకారం అందించాలని భావిస్తున్నట్లు చౌదరి పేర్కొన్నారు. ఎరువులు, పురుగు మందులు తో పాటు సీడ్స్ అమ్మాలని, పెట్రోల్ బంక్ అభివృద్ధి, లాకర్లు సంఖ్య పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. సొసైటీ లాభాల బాటలో ఉన్నప్పటికీ, బకాయిలు కూడా అధిక మొత్తం లో ఉన్నాయని రైతులు బకాయిలు చెల్లించేలా శ్రద్ధపెట్టాలని, రెండవ సారి సొసైటీ కి అధ్యక్ష పదవి చేపట్టిన ఈయన మహాజన సభ సందర్భం గా ఆయన సొసైటీ ద్వారా కొత్త విధానాలు అమలు లోకి తీసుకువచ్చి ఆదాయం కూడా పెంచాలన్న నిర్ణయాల పై సభ్యుల తో చర్చించుతున్నట్లు జొన్నలగడ్డ తెలిపారు. సహకార సంఘానికి సహకరంగా ఉంటా....ముప్పిడి నిబంధనలకు లోబడి సొసైటీ కి ఆధ్యాయ మార్గాలను అన్వేషిస్తూ, సొసైటీ అభివృద్ధికితన సహకారం ఎపుడు ఉంటుందని అన్నారు. ఈ మహాజన సభకు ముఖ్య అతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే విచ్చేసారు. సభలో పాల్గొన్న తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన అన్నమరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ తమ గ్రామ రైతులు అన్నదేవరపేట సొసైటీ పరిధి లోకి వచ్చినప్పటికీ, డిపాజిట్లు మలకపల్లి సొసైటీ లో వేసుకుంటున్నామని, తమకు కూడా యూరియా వంటి సబ్సిడీ ఎరువులు సీజన్ లో సరఫరా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీ పరిధి మార్చుకుంటే సాధ్య పడే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వరి కోతలు ప్రారంభించామని, ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, రైతు సభ్యులు కుంటముక్కల వీర భద్రరావు అడిగారు. రైతులకు అనువుగా వుండే విదంగా సిబ్బంది పనిచేసే సమయాలను క్రమబద్ధీకరించాలని చెరుకూరి వెంకట్రావు, గంగాధరం లు కోరారు. నాయకులు రేకపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా ప్రకృతి ఆధారిత వ్యవసాయం కు తోడ్పాటు అందించి, ఆర్గానిక్ ఉత్పత్తు లను సోసైటీ ద్వారా విక్రయించాలని కోరారు. ఈ సమావేశంలో టుమెన్ కమిటీ సభ్యులు సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ ఏ.ఎం సి రేకపల్లి మంగమణి, సొసైటీ ఉపాధ్యక్షులు బోడపాటి గంగరాజు, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, నాయకులు మద్దిపాటి ప్రకాశం, ఉపసర్పంచ్ మద్దిపాటి రామారావు, నామన పరమేశ్వర రావు , రాపాక శ్యామ్, చెరుకూరి వెంకట్రావు, గెడ్డం జగన్, , తిగిరిపల్లి గోపి, కోడి శంకరం, నామన బూరయ్య, రేఖపల్లి ముత్యాల రావు, ఎన్డీయే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగపతినగరం వ్యాపారికి ప్రమాదం.. జీజీహెచ్‌కు తరలింపు

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మార్చి, 25:-** కిర్లంపూడి--ప్రత్తిపాడు రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జగపతినగరానికి చెందిన కూరగాయల వ్యాపారి పిడుగు రమణకు తీవ్ర గాయాలయ్యాయి. పరీక్షలకు వెళ్తున్న ఓ విద్యార్థి నిర్లక్ష్యంగా బైక్ నడిపి వరుసగా రెండు బైకులను ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమణను స్థానికులు వెంటనే ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్)కు రిఫర్ చేశారు.





# స్వర్ణాంధ్రలో మొదటిరోజు జాతీయస్థాయి హ్యాకతాన్

**నర్సాపురం, వజ్ర భారతి, మార్చి 25:** సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 25 న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, సైబర్ సెక్యూరిటీ అండ్ బిజినెస్ సిస్టమ్స్ డిపార్ట్మెంట్ మరియు ఆక్వాటెక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విజన్ - ఎక్స్ 2026 జాతీయస్థాయి హ్యాకతాన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి 64 టీంలు , ఇతర రాష్ట్రాల నుంచి 12టీంలు, స్వర్ణాంధ్ర కళాశాల నుంచి 37 టీంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ కొండవీటి వెంకట సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, డైరెక్టర్ ఎస్ కీర్తి కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ గోపీచంద్ ఘనంగా ప్రారంభించారు.సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ పి శ్రీనివాసులు, డాక్టర్ బి మధు కుమార్, సి ఎస్ అండ్ బి ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి మురళీమోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.

# కేంద్ర ఆరోగ్యశాఖామాత్యులు జేపీ నడ్డా ను కలిసిన జాతీయ ఆర్ఎంపీ,పీఎంపీ జేఏసీ నాయకులు



**రాజమహేంద్రవరం, వజ్ర భారతి, మార్చి 25:** న్యూఢిల్లీ పార్లమెంట్ భవనం లో కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు జేపీ నడ్డా ను,కేంద్ర విమాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు సహాయంతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు,జాతీయ జేఏసీ గౌరవ అధ్యక్షులు టి జనార్ధన్ ఆధ్వర్యంలో జాతీయ పీఎంపీ, ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ స్థాయిలో పీఎంపీ, ఆర్ఎంపీల సమస్యల గురించి వివరించి, జాతీయ స్థాయిలో గుర్తింపు గురించి వివరించడమైనది.ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గ్రామాల్లో ప్రాధమికంగా వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ ల సమస్యను పరిశీలిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ కన్వీనర్ వీబీటీ రాజు,ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు,ఏపీ జేఏసీ కన్వీనర్ జీఎస్ ప్రసాద్,ఎమ్ సుధాకర్, జాతీయ జేఏసీ నాయకులు గుజరాత్ నుండి సీఎస్ రావు,షకారియా నవీన్ చంద్ర,తెలంగాణ నుండి పుల్గం మోహన్,ఉత్తర ప్రదేశ్ నుండి ఓపీ మిశ్రా,యోగేష్ జోస్వాల్,బీహార్ నుండి అన్షు తివారీ, పంజాబ్ నుండి ధన్మాల్ గోయల్,గుస్మైల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వావలంబన దిశగా మరో అడుగు

## సబ్సిడీపై కుట్టుమిషన్లు పంపిణీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




**జీలుగుమిల్లి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మార్చి 25:** గ్రామీణ మహిళల ఆర్ధిక స్వావలంబనకు దోహదపడే కార్యక్రమంగా హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సబ్సిడీపై కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం జీలుగుమిల్లి మండలం కామయ్య పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు.అనంతరం గ్రామంలోని ఒక లబ్ధిదారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.సబ్సిడీపై అందిస్తున్న కుట్టుమిషన్లు మహిళలకు స్థిరమైన ఆదాయ వనరుగా మారి, చిన్న స్థాయి వ్యాపారాలకు దారి తీస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి ద్వారా స్వతంత్రంగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.హోప్ మినిస్ట్రీస్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసించారు. సంస్థ నిర్వాహకులు గడ్డం శ్యామ్యూల్ జాషువా చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మార్పుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షుడు బండారు అనిల్, టీడీపీ అధ్యక్షుడు పానుగంటి శ్రీను, కూటమి నాయకులు గూడపాటి అరుణ్, గూడెల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వాధికారులు ప్రభుత్వం జీతం తీసుకొంటు ప్రభుత్వం ఆస్తులను దోచేస్తుంటే చోద్యం చూస్తున్నారు





**శంకవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు మార్చి :- 25 :** పట్టపగలు శంఖవరం గ్రామపంచాయతీ మరియు ఆర్ అండ్ బి శాఖలకు చెందిన స్థలంలో గల గానుగ చెట్టును నరికి పట్టికెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు, అధికారులకు ఫిర్యాదు చేసినా కానీ గ్రామపంచాయతీ ఆర్ అండ్ బి శాఖ అధికారులు కనీసస్పందన లేదు.శంఖవరం మండలం శంఖవరంగ్రామం నందు కత్తిపూడి నుండి శంఖవరం వచ్చే రహదారిలో కుడివైపుగా మద్దూరి మాణిక్యాలు ఇంటి ఎదురుగా గల పంచాయితీ, ఆర్ అండ్ బి రోడ్డు స్థలంలొ గల గానుగచెట్టును నిన్న అనగా:25-03-2026వ తేదీన పట్టపగలు చెట్టును నరికి తీసుకెళ్ళిపోతున్నా స్దానికపంచాయతీ అధికారులు కానీ ఆర్ అండ్ బి అధికారులు కానీ కనీసం గుర్తించిన వైనం ఇది.సదరు నరికి వేసినట్టు నేను గుర్తించి ఫోన్ ద్వారా ఆర్ అండ్ బి స్దానిక అధికారికి అయిన కామేశ్వరరావుటపోన్ నెంబరు 78424 82728ఊ కు ది:25-03-2026వ తేదీన సాయంత్రం:04-00 గంటలకు చెట్టు నరికి వేసిన సంగతిని తెలియజేసి యున్నాను.ఫిర్యాదు చేసినా కానీ ఇప్పటివరకు ఎటువంటి సమాచారం ఇవ్వని దుస్థితి ఏర్పాడింది.మండల కేంద్ర కార్యాయాలుకు కూతవేటు దూరంలో ఎంపీడీఓ ,తహాశీల్దారు ఉన్నా కాని వాల్టా చట్టాన్ని కాదని ప్రభుత్వ స్థలాలలో గల చెట్టులు నరికి వేసినకాని సంబంధిత శాఖల అధికారులు మితిమీరిన రాజకీయ జోక్యానికి లొంగుపోవడం వల్లన, మమ్ములను ఉన్నచోటు నుండి బదిలీ చేయిస్తారనే భయంతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అవుతున్న కాని జరిగి అన్యాయం చూస్తు ఏవిధమైన చర్యలు అక్రమార్కులు తీసుకోవడం లేదని ఇందుమూలంగా మేకల కృష్ణ అనే నేను తెలియజేస్తున్నాను. 2025 డిసెంబరు, జనవరి నెలలో =ఢదీ శాఖ వారి చెట్లులను విద్యుత్ లైన్లు నెల్లిపూడి తీసుకొనే వెళ్ళె సందర్భంలో అనుమతులు లేకుండా నరికి వేసిన చెట్టులు కేసుఆర్ అండ్ బి రాష్ట్రస్దాయి అధికారులు,ప్రదాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వారి వద్ద సాక్ష్యాలుతొ పెండింగ్‌లో ఉన్నాది. ఇప్పుడు మళ్ళీ ఇలా ఉన్నాయి పరిస్థితులు. ఎద్దైయిన కాని ప్రజలలో చైతన్యం రానంతకాలం ఇలాగే ఉంటాయి పరిస్థితులు.

# కొంతంగి శ్రీకృష్ణ ఆలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**అన్నదానానికి రూ.20 వేల విరాళం**

**ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొని ప్రత్యేక పూజలు**

**భక్తులతో కలిసి సేవా కార్యక్రమాలు**



**శంఖవరం, వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మార్చి :- 25 :** శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో శ్రీకృష్ణ ఆలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని, శ్రీకృష్ణ స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నెలకొల్పిన ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను ఆకట్టుకుంది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలు కేవలం ఆరాధనా కేంద్రాలు మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూలతను పెంచుతాయని, యువతలో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన రూ.20,000 విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. అన్నదానం మహాదానం అని పేర్కొంటూ, భక్తులకు భోజన సదుపాయం కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ గింజల కొండబాబు, ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, అంగన్వాడి విభాగం పద్మావతి, దూళ్ళ శివ, బత్తుల శివ, తోట రాంబాబు, గింజల బాబురావు, ఈగల గంగా, కొత్తపల్లి వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు కోన బాబ్జి, డాక్టర్ ఎడ్ల సత్యనారాయణ, ఎంపిటిసి సేంద్రిపు భాస్కర్ రావు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, గోనగల అజయ్, దాడి పుత్తయ్య, తూపాటి బాబ్జి, తూపాటి మణికంఠ, తిమ్మిశెట్టి రాజా, మర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపడంతో పాటు భక్తుల ఐక్యతను ప్రతిబింబించిన వేడుకగా నిలిచింది.

# ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: వజ్రభారతి, మార్చి 25:** ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు వడదెబ్బ (హీట్ స్ట్రోక్) నుండి తమను తాము రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులకు కూడా పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల మధ్య తీవ్రమైన ఎండ ఉంటుందని, ఈ సమయంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, నీడలో ప్రయాణించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, కాఫీ, టీలు, రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం మరియు జంక్ ఫుడ్ వంటి పదార్థాలు తీసుకోకుండా ఉండాలని సూచించారు. ప్రజలు తరచుగా తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు వంటి ద్రవాలు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి మోతాదు నిలుపుకోవాలని తెలిపారు. రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు త్రాగాలని సూచించారు. ఎండాకాలంలో గాఢమైన రంగు మరియు మందపాటి దుస్తుల బదులు, లేత రంగుల్లో ఉండే తేలికైన కాటన్ దుస్తులు ధరించడం మంచిదని తెలిపారు. శరీరంలో నీరు తగ్గిపోవడం వలన వడదెబ్బ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామాలు మరియు పట్టణాల్లో త్రాగునీటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో చల్లని త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు వడదెబ్బ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తరలించి, చల్లటి నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని సూచించారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరేవరకు చల్లబరచే చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని అన్నారు. అదేవిధంగా, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ ద్రావణం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు ఇవ్వాలని సూచించారు. అయితే వడదెబ్బ వల్ల అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు త్రాగించకూడదని, వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఈ నెల 25 నుంచి సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్. కర్నూల్ కలెక్టర్ సిరి

**కర్నూల్ మర్చి 25, వజ్రభారతి ( జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ పొందేందుకు ఈ నెల 25 నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని కర్నూల్ కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. స్వర్ణ గ్రామ/వార్డు కార్యాలయాల ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చున్నారు. ఆన్లైన్ ద్వారా 21 రకాల జబ్బులు, వైకల్యాలకు సర్టిఫికెట్లు జారీ చేస్తారని పేర్కొన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వైద్య పరీక్షల అనంతరం అర్హత మేరకు సర్టిఫికెట్లు ఇస్తారని తెలిపారు.ఈ అవకాశాన్ని అంగవైకల్యం ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





## ప్రజలకు సమర్థవంతంగా సేవలందించడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యం

**పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భూమిపూజ చేసిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**

**లేపాక్షి,వజ్ర భారతి మార్చి 25:**-శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి పట్టణంలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి,బుధవారం జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీతో పాటు,హిందూపురం డిఎస్పీ కే.వి. మహేష్ హాజరయ్యారు. సి.ఎస్.ఆర్ (సీఎస్ఆర్ ) నిధుల ద్వారా నిర్మాణానికి సహకారం అందిస్తున్న బాలాజీతో కలిసి, సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలను మరింత సులభతరంగా, సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో,లేపాక్షి పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని అన్నారు.అలాగే లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు సంబంధించిన పోలీస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉంచే విధంగా,ఈ భవనం పై అంతస్తులో సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం హిందూపురం టౌన్‌లో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని ఇక్కడికి మార్చడం ద్వారా,ప్రజలకు మరింత చేరువ కావడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా నిర్మాణానికి సహకారం అందించిన బాలాజీని,జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తో పాటు, హిందూపురం డిఎస్పీ కే.వి. మహేష్,బాలాజీ ఆగ్రో ఫార్మ్స్ అధినేత బాలాజీ,తహసీల్దార్ సౌజన్య,సి.ఐ.ఆంజనేయులు, ఎస్ఐ నరేంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు



పుట్టపర్తి,వజ్ర భారతి మార్చి 25:-శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో,మద్యం దుఖానాల లైసెన్స్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ దరఖాస్తుదారుల సమక్షంలో ఈ లాటరీని నిర్వహించారు.ధర్మవరం టౌన్‌లో నోటిఫై చేసిన ఒక మద్యం దుఖాణం కోసం,ముగ్గురు వ్యక్తుల నుండి మొత్తం 4 దరఖాస్తులు అందాయి. విజేత (సక్సెస్‌ఫుల్ అప్లికెంట్): ఆర్.రవి కుమార్. రిజర్వ్ 1అండ్ 2: విజయ్ కుమార్ లు మద్యం దుఖాణాలకు లైసెన్స్ పొందారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తోట నరసింహం వాస్తవాలు గ్రహించి మాట్లాడాలి: మ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మార్చి, 25:- జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ నిన్న మాజీ మంత్రి తోట నరసింహం జగ్గంపేట డ్రైవర్స్ కాలనీ విషయమై కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడిన ఆయన అవగాహన రాయిత్యంతో మాట్లాడారని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆయన వాస్తవాలను మరిచి మాట్లాడడం జరిగిందని డ్రైవర్స్ కాలనీ లో పేదల పట్టాలను రద్దు చేయొద్దని అనడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. 2010లో తోట నరసింహం మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 170 మంది లబ్ధిదారులు డ్రైవర్లకు, ఆశా వర్కర్లకు, సెక్స్ వర్కర్లకు, విలేకరులకు, సామాన్య ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని కానీ అక్కడ మౌలిక వసతులు లేక ఇల్లు కట్టుకోలేకపోయారని ఆయన మాట్లాడడం జరిగిందని మరి ఆయన మంత్రిగా ఉన్నప్పుడు చిన్న కాలనీ అయినటువంటి డ్రైవర్స్ కాలనీకే మౌలిక వసతులు కల్పించ లేక పోయారంటే వారి యొక్క పరిపాలన ఏ విధంగా సాగిందో ఒక్కసారి గ్రహించాలని ఆయన అన్నారు. అక్కడ నిజమైన లబ్ధిదారులు ఎంతమందో,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతమంది ఉన్నారు నాకు తెలుసును అని 2000 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేగా నేను అక్కడ డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు ఇస్తే 2010లో అక్కడ ఇల్లు నిర్మించుకోలేదని నెపం పెట్టి అప్పటి పట్టాలు రద్దుచేసి 2010 మంత్రిగా తోట నరసింహం ఆయనకు నచ్చిన వారికి పట్టాలు ఇష్యూ చేయడం జరిగిందని, 2000 సంవత్సరంలో మేము ఇచ్చిన లబ్ధిదారులు అందరూ వీధిన పడ్డారని ఆయన అన్నారు. అక్కడ అర్హులైన లబ్ధిదారులతో పాటు పేదవారు ఎవరైనా స్థలాలు కొనుగోలు చేసినట్లయితే వారికి కూడా న్యాయం చేసి వారందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వడం మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు మా కార్యకర్తలకూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలం ఇచ్చి తీరతానని జ్యోతుల నెహ్రూ అన్నారు. వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని మాజీ మంత్రి తోట నరసింహంకు తెలిపారు . ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, పిల్లా చంటిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, ఘాజింగం సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పోసిన ప్రసాద్, గల్లా రాము తదితరులు పాల్గొన్నారు .



# జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రవికుమార్‌తో ఎమ్మెల్యే రాధాకృష్ణ భేటీ

## జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం

**తణుకు, వజ్రభారతి, మార్చి 25:** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, ప్రజా సమస్యలు, వాటి పరిష్కారాలపై జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సుదీర్ఘంగా చర్చించారు. బుధవారం విజయవాడలోని మంత్రి రవికుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతోసహా ఇతర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తణుకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తణుకు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నాలుగు స్థంభాలుగా ఉంటూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తణుకు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు చేశామన్నారు. కూటమి అధికారంలోకి రాగానే సాగునీటి సంఘాలనే ఏర్పాటు చేసి కాలువల్లో తూడు తొలగించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో భేటీ అయిన ఎమ్మెల్యే రాధాకృష్ణ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై చర్చించారు. మరింత అభివృద్ధి, సంక్షేమం అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# రాంపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం

**రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం.. ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్**



**తుగ్గలి మార్చి 25 (వజ్రభారతి న్యూస్):** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే కే. ఈ. శ్యాం కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాంపురం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ భీమిలింగ చౌదరి, మాజీ సర్పంచ్ చంద్రన్న, స్థానిక టిడిపి నాయకులు దేవేంద్ర ,వెంకట్రామ చౌదరి, మల్లయ్య, మద్దిలేటి, ఫీల్డ్ అసిస్టెంట్ ఇస్మాయిల్, గంపల శివ, మదిరి శేఖర్, పత్తికొండ అశోక్, తదితరులు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ కు మేళతాళాలతో, బాణా సంచులు పేల్చుతూ ఘన స్వాగతం పలికి, శాలువా గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ఏటా మూడు విడతల్లో నేరుగా రైతు ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తోందన్నారు. గ్రామంలో రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను పలకరించారు. ప్రతి రైతు కుటుంబం ఆత్మాభి మానంతో గౌరవంగా బతకాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షన్నారు. పంట కాలంలో పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వం రూ.20వేల పెట్టు బడి రాయితీ నేరుగా రైతుల అకౌంటుకు జమ చేయడం జరుగుతోందన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.రైతులు ధైర్యంగా పంట పొలాల్లో వ్యవసాయం చేయాలని, ఏ ఇబ్బంది ఎదురైన అండగా మేమున్నామన్నారు. సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందజేయడంతో పాటు పంట ఆఖరిలో గిట్టుబాటు ధర లేనప్పుడు పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతోందన్నారు. దాంతో బహిరంగ మార్కెట్లో పంట విలువ పెరిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. లబ్ది పొందిన కొందరు రైతులతో ఎమ్మెల్యే వ్యక్తిగతంగా కలుసుకుని ఈ నగదు వారికి ఎలా ఉపయోగపడిందో అడిగి తెలుసుకున్నారు. రైతుకు ప్రతి సందర్భంలోనూ కొండంత అండగా నిలుస్తున్న చంద్ర బాబు ప్రభుత్వానికి అన్నదాతలు అండగా ఉండాలని విన్నవించారు. వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ ప్రభుత్వం ద్వారా రైతులకు అందుతున్న రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, సింగల్ విండో అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,టిడిపి నాయకులు మనోహర్ చౌదరి, మధుబాబు చౌదరి, కడమ కుంట్ల పక్కీరప్ప, అక్బర్, కోటేష్ గౌడు, ఉప్పర్ల పల్లె మనోహర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలులో శ్రీ గణపతి దేవాలయం అక్రమ తొలగింపునకు యత్నం సరికాదు ... బీజేపీ పార్టీ నాయకులు మధు గౌడ్

**ప్రభుత్వ అధికారులకి హిందూ దేవాలయలు మాత్రమే కనపడుతాయా ?... మధు గౌడ్**

**సనాతన ధర్మం హిందూ దేవి, దేవుళ్ళ జోలికి వస్తే తాట తీస్తాం అన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ?...**

**కర్నూల్ మర్చి 25, వజ్రభారతి ( జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** కర్నూలులోని నంద్యాల చెక్పోస్ట్ రోడ్డులో ఉన్న పుల్లారెడ్డి కాలేజీ సమీపంలోని శ్రీ గణపతి దేవాలయాన్ని మున్సిపాలిటీ అధికారులు అక్రమంగా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ నాయకుడు మధు గౌడ్ ఆరోపించారు. ఈ ఘటనపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అందరు ఐక్యమాత్యంగా కలసి పోరాడి దేవాలయాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు హిందూ దేవాలయాలపైనే చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. సీఎం, డిప్యూటీ సీఎం దేవాలయల జోలికి కానీ, హిందూ సనాతన ధర్మం జోలికి ఎవరైనా వస్తే తాట తీస్తాం అన్నారు, ఈ ఘటన పై కూటమి నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ స్పందించి, దేవాలయని పరిరక్షించాలని ఆయన కోరారు.

# నంద్యాలలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**పత్తికొండ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర**



**పత్తికొండ మార్చి 25 (వజ్రభారతి న్యూస్):** ఏప్రిల్ 17 18 19 నంద్యాలలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం పత్తికొండ మండలం హోసూరు వేర్ హౌస్ గోడౌన్ హమాలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వేర్ హౌస్ గోడౌన్ అమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామాంజ నేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పత్తికొండ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో ఏప్రిల్ 17 18 19 జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు కార్మికులు కర్షకులకు వెన్నుగా ఉంటుందని సిఐటియు చేపట్టే ఉద్యమాల ద్వారానే రాష్ట్రంలో అనేక కార్మిక సంఘాలు వారి హక్కులను సాధించుకోవడం జరుగుతుందని ముఖ్యంగా హమాలీ కార్మిక వర్గం సిఐటియు వెన్నంటే ఉంటుందని వారి కోసం సిఐటియు నాయకత్వం కూడా అహర్నిశలు పనిచేయడం జరుగుతుందని కష్టజీవుల కోసం సిఐటియు కథం తొక్కుతుందని ప్రభుత్వాలు మాత్రం కార్మిక వర్గాన్ని నేరుగారిచే ఆలోచన విధానంతో ముందుకు కదులుతాయని కార్మికులకు ఎన్నికల హామీలు ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ప్రభుత్వ పథకాలను ఏదో ఒక వంక పెట్టి కార్మికులకు దూరం చేస్తున్నటువంటి దుర్మార్గమైన చర్యను వెంటనే ఆపాలని అన్ని ప్రభుత్వ పథకాలను కార్మికులకు అందేలా అధికారులు యంత్రాంగం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌస్ గోడౌన్ హమాలీలు సుంకన్న, నాగేంద్ర, వంశీ, టి. సహదేవుడు, ఎం. రాజు, హుసేని, మధు, మద్దిలేటి, వై. రమేష్, ఏ. అమాస్, తదితరులు పాల్గొన్నారు



# అట్టహాసంగా ఆత్మీయ సర్పంచ్ లకు అభినందన సభ..

**వైయస్సార్ సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి**

**వైయస్సార్సీపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్ యాదవ్ ఎంపీపీ ఆర్, రామంజమ్మ**

**ఎంపీపీ సహాయక సలహాదారుడు హనుమంతు**

తుగ్గలి మార్చి 25 (వజ్రభారతి న్యూస్): తుగ్గలి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన సభకు హాజరైన సర్పంచ్ లు. ఏప్రిల్ 2వ తేదీకి సర్పంచ్ ల పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్ లకు సత్కారం. ఐదేళ్ల ప్రజా సేవకు అభినందన సభ, తుగ్గలి మండలంలో ఐదేళ్ల పాటు ప్రజాసేవలో నిలిచిన సర్పంచ్‌లకు అట్టహాసంగా అభినందన సభ నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన ప్రజా ప్రతినిధులను గౌరవిస్తూ ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్‌ల హాజరు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నేతలకు సన్మానం. పదవీకాలం ముగిసే సందర్భంలో సేవలకు గుర్తింపుగా కార్యక్రమం వైయస్సార్సీపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్‌లు అధికారానికి కాదు, అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది, గ్రామాలను ఎంతో గొప్పగా అభివృద్ధి చేయడం జరిగింది. వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం,శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ లు వేరు కాదు.. మా కుటుంబం వేరు కాదు.. అందరూ ఒకే కుటుంబంలా బ్రతికాం. రాజకీయంగానే కాదు కష్టమొచ్చినా, ఆపద వచ్చినా, పండుగ వచ్చినా, విపత్తు వచ్చినా, అందరూ ఒకటిగానే ఉన్నాం. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సొంత మనిషిలా మీకు సాయం చేశాను.. మీరు కూడా నన్ను ఒక నాయకుడిగా కంటే ఒక కుటుంబ పెద్దగా భావించి ఆదరించారు..పాతికేళ్లకుపైగా మన బంధం ఒక కుటుంబంగానే కొనసాగింది. ఇప్పుడు కూడా నాపై కూటమి ప్రభుత్వ కుట్రలను ఎదర్కొవడానికి ఒక కుటుంబంగానే పోరాడుతున్నాం. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులతో గ్రామ సర్పంచ్ పేరును భవిష్యత్తు తరాలు చెప్పుకుంటాయి. సర్పంచ్ లు తలెత్తుకునేలా చేశాం. ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేశాం, రచ్చబండలు కట్టించాం, గ్రామ సచివాలయాలు కట్టించాం. రైతు భరోసా కేంద్రాలు కట్టించాం. మహిళా భవనాలు నిర్మించాం. పచ్చని చెట్లు నాటించాం.. ఇలా చెప్పలేనంతగా అభివృద్ధిని పరిగెత్తించాం. తుగ్గలి మండలంలో జరిగిన అభివృద్ధి మరెక్కడా జరగలేదు..నభూతో నభవిష్యత్తు అన్న విధంగా గ్రామాలను తీర్చిదిద్దడం జరిగింది.. అదంతా సర్పంచ్ లుగా ఉన్న మీ అందరి సహకారంతోనే సాధ్యమైంది. గ్రామ పంచాయతీ పటంలో మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి తరతరాలు చెప్పుకుంటాయి. జగనన్న ప్రభుత్వంలో మూడేళ్లుగా పరిపాలన చేసిన సర్పంచ్ లు రెండేళ్ల పాటు కూటమి ప్రభుత్వంలో కూడా పనిచేశారు. గ్రామాల్లో అప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప ఈ రెండేళ్లలో ఏమీ జరగలేదని మీ అందరికీ కూడా తెలుసు. మన హయాంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులకు నేటికీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు అంటే ఏ స్థాయిలో మనం అభివృద్ధి చేశామో గుర్తుంచుకోవాలి. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాం.. ప్రభుత్వం మారినా మీ పోరాట పటిమ మాత్రం మారలేదు. జగనన్న ఇచ్చిన అవకాశం, జగనన్న అందించిన సహకారం, జగనన్న చూపించిన ఆదరణతోనే తుగ్గలి మండలంలో ప్రతి గ్రామంలో పది కోట్లకు తక్కువ లేకుండా అభివృద్ధి పనులు చేయగలిగాం. సర్పంచ్ లుగా మీ పదవీ కాలం ముగియగానే వెనక్కు తిరిగి చూసుకుంటే ఏమీ లేదన్న బాధ మీకు అవసరం లేదు.. కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి మీ వెంట నిలిచింది. ఎవ్వరు వచ్చి అడిగినా సర్పంచ్ గా మీ హయాంలో జరిగిన అభివృద్ధిని చూపించవచ్చు. పదవిలో ఉన్నప్పుడు పంచాయతీ అభివృద్ధికి పనిచేశారు.. పదవి పూర్తయిన తరువాత పార్టీకి పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. పంచాయతీల్లో సర్పంచ్ లుగా ఉన్నంత కాలం మీరు రాజకీయాలు చేయలేదు కానీ ఏప్రిల్ 2వ తేదీ తరువాత మీ పదవులు ముగియగానే జగనన్న సైనికులుగా మారి పార్టీ పటిష్టతకు గ్రామ స్థాయిలో పనిచేయాలని కోరుతున్నా ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, పగిడిరాయి జగన్నాథ్ రెడ్డి,రాతనమోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, అట్ల గోపాల్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ వ్యక్తిగత ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన తుని రీజనల్ మేనేజర్ డి. ప్రసాదరావు

జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మార్చి, 25:- ఎస్‌బీఐ తుని ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో జగ్గంపేటలో ఒక ముఖ్య కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట మెయిన్ బ్రాంచ్ (02731)కు చెందిన ఖాతాదారునికి సంబంధించిన రూ.40 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా క్లెయిమ్ మొత్తాన్ని నామినీ కె. కనక మహాలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమానికి తుని రీజనల్ మేనేజర్ డి. ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జగ్గంపేట చీఫ్ మేనేజర్ ఎస్. నవీన్ కుమార్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సీఎస్ఎం ఎ. శ్రీనివాస్, బీడీఎం వి. ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు తమ ఖాతాకు వ్యక్తిగత ప్రమాద బీమా కలిగి ఉండటం ఎంత అవసరమో వివరించారు. ఆపద సమయంలో ఈ బీమా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని, ఈ క్లెయిమ్ చెల్లింపు దానికి ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు.



# ప్రభుత్వ హామీలు అమలుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**తీర ప్రాంత గ్రామాలలో తుఫాను షెల్టర్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించాలి**

**కొబ్బరి చెట్ల ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన కల్పించాలి**

**ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ సి.ఇసాక్ భాషా**

**భీమవరం: వజ్రభారతి, మార్చి 25:** జిల్లాలో ప్రభుత్వ హామీల అమలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమయపాలనతో పనులను పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ సి.ఇసాక్ భాషా పేర్కొన్నారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అస్యూరెన్స్ కమిటీ సమావేశంలో చైర్మన్ సి.ఇసాక్ భాషా, కమిటీ సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి కలిసి ప్రభుత్వ హామీల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, కౌన్సిల్‌లో ఇచ్చిన హామీలు జిల్లాలో ఏ విధంగా అమలవుతున్నాయో సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక హామీలు ఇప్పటికే పూర్తి చేయబడినట్లు చెప్పారు. తుఫాన్ షెల్టర్ల నిర్మాణం, ఎస్సీ,ఎస్టీ, బీసీ కాలనీలో దేవాలయాల నిర్మాణం, నర్సాపూర్ సఖినేటిపల్లి రైల్వే వంతెన, శీతల గిడ్డంగులు, కొబ్బరి చెట్లకు బీమా పథకం, కాలువలు ఆధునికరణ, మత్స్యకారులతో సమానంగా చేనేత కార్మికులకు గృహాల కేటాయింపు, మత్స్యకారుల జీవనోపాధి, ఫిష్ మార్కెట్లో ఏర్పాటు, మత్స్యకారుల ఇంధనం పై సబ్సిడీ అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా తీర ప్రాంత గ్రామాలలో ఉన్న తుఫాను షెల్టర్ల పరిస్థితిపై సమీక్షిస్తూ, వాటిలో చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాటి అభివృద్ధికి అవసరమైన నిధుల




కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో చిన్న దేవాలయాల నిర్వహణ, అర్చకుల జీతభత్యాలు, ధూప దీప నైవేద్యాల అమలు పరిస్థితిని దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిధిలావస్థలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొబ్బరి రైతుల సంక్షేమం దృష్ట్యా కొబ్బరి చెట్లకు భీమా చేయించుకోవడంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో చెట్లకు నష్టం కలిగితే భీమా ద్వారా రైతులకు ఆర్థిక రక్షణ లభిస్తుందని చెప్పారు. దీనిపై జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ హామీల అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, పురోగతిపై క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా శీతల గిడ్డంగుల ఏర్పాటు, కాలువల ఆధునీకరణ, మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు గృహాల కేటాయింపు, ఫిష్ మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్యకారులకు ఇంధన సబ్సిడీ వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కవురు శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ అధికారి జి.పిచ్చయ్యతో పాటు దేవాదాయ, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఉద్యాన శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు చంద్రబాబు

**ముఖ్యమంత్రి దూరదృష్టితో ఎడారి భూముల్లో కృష్ణా జలాల ప్రవాహం**

**బంగారు పంటలతో కళ కళ లాడుతున్న పచ్చని భూములు**

**నియోజవర్గం లో 193 చెరువులకు హంద్రీ నీవా ద్వారా నీటితో పుట్టపర్తి సస్య శ్యామలం**

**ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ**

**రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటిటా ప్రజలతో మమేకమైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

బుక్కపట్నం,వజ్ర భారతి మార్చి 25:-ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో ఎడారి ప్రాంతాల్లో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు పారుతున్నాయని,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాల్లో హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి,చెరువులను నింపిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదన్నారు.పుట్టపర్తి నియోజవర్గంలోని బుక్కపట్నం మండలం మారాల,సీకాయ కుంటపల్లి కృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటా పర్యటించి కూటం



ప్రభుత్వం అమలు చేస్తున్న, సంక్షేమ పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేశారు. రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. వెనుకబడిన కరువు ప్రాంతంలో కృష్ణా జలాలు పారడంతో,ఎడారి బీడు భూముల్లో బంగారు పంటలు సాగై ఆ పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయని తెలిపారు.రైతును ఆదుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోం దని పేర్కొన్నారు.ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలు రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ఒక కుటుంబానికి లక్ష నుంచి 1,50,000 వరకు సంక్షేమ లబ్ధి చేకూర్చినట్లు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు.ఈరోజు ఉమ్మడి జిల్లాలో పేదలకు సేవ చేస్తున్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ద్వారా,ఎఫ్ సీ ఆర్ ఏ మంజూరయ్యేలా ప్రత్యేక కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు,మంత్రి నారా లోకేష్ బాబుకు,కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మారాలలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కృష్ణాపురంలో పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి,ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆస్తి ప్రజల హక్కు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కృష్ణాపురం గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ రాజ ముద్రకలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా 584 మంది రైతులకు పంపిణీ చేశారు.గత ప్రభుత్వ హయాంలో వైసిపి పెద్దల ఫోటోలను రైతుల పాస్ పుస్తకాలపై ముద్రించుకున్నారని గుర్తు చేశారు.మన ఆస్తిపై ఇతర పోటోలు కాకుండా మన ఆస్తి మనకే హక్కు ఉంటుందని, ఇతరులకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని,ఆస్తి మన హక్కు అని అన్ని హక్కులు కల్పించిన,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జీవితాంతం మనం గుర్తు పెట్టుకోవాలని కోరారు.అనంతరం కృష్ణాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో,ఖాసింబి కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి,కృష్ణాపురం సహకార అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు,గంగాధర్,అంజనప్ప, రామానాయుడు,హరి,కిష్టప్ప, దుర్గమప్ప,సూరి,తిప్పన్న, నారాయణస్వామి,రవీంద్ర,సాయి వ్యవసాయాధికారి నటరాజ్, సచివాలయ సిబ్బంది కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనాపల్లిలో గోపాలకృష్ణుని ఆలయ ప్రారంభ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మార్చి, 25:-** జగ్గంపేట మండలం కిర్లంపూడి పరిధిలోని గెద్దనాపల్లి గ్రామంలో శ్రీ గోపాలకృష్ణుని ఆలయ ప్రారంభ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్థులతో కలిసి మహా అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందించి, సమాజంలో శాంతి, సౌహార్ద్రాన్ని పెంచుతాయని తెలిపారు. ఆలయ అభివృద్ధి, గ్రామ అభ్యున్నతి కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల నవీన్, నిమ్మల శ్రీను, ఆకుల సురేంద్ర, అరినే రాజేష్, బర్నికల తాతాజీ, అలమల్ల నాగు, కోన దొర, ఒమ్మి లక్ష్మజీ, ఒమ్మి అబ్బు, సప్పా తాతాజీ, సామిరెడ్డి పద్మనాభం, గ్రామ పెద్దలు, భక్తులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భీమ్ దీక్ష జ్ఞాన దీక్షకు విశేష స్పందన

## నిర్మల్ బుద్ధ విహార్ లో 10 వ రోజుకు చేరిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్షలు

### బుద్ధ విహార్ కమిటీ నిర్మల్

**నిర్మల్ వజ్రభారతి న్యూస్ మార్చ్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 10 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష,జ్ఞాన దీక్ష లు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటానికి, జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్ధన చేశారు. అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లను స్వీకరించారు.తెల్లని దుస్తులు, నీలి కండువాలు ధరించారు. మహనీయుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి రోజు ప్రారంభమైన ఈ దీక్షలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగనున్నాయి.ఇంకా ఎవరైన దీక్ష స్వీకరించ దలిచిన వారు మధ్యలో ఎప్పుడైన స్వీకరించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, సింగరి జగదీష్ , భగత్ నారాయణ,చిట్టి మల్ల మోహన్, అరుణ రాణి మునేశ్వర్, దౌడ భాస్కర్ , దౌడ బవ్య అర్పిత,రిషేంద్ర, రిషిత, ఆమ్రపాలి లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం.కుంటోల్ల వెంకటస్వామి,రావుల గంగన్నలు గ్రంథ పఠనం చేశారు.స్వీట్లు, పండ్లు, పులిహోర,పాయసం పంపిణీ చేశారు.వందన సమర్పణతో ముగించారు.

# బాసర ఆర్జీయూకేటీ లో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.సాయి కిరణ్

### శాంతి భద్రతల సంరక్షణలో అందరూ సహకరించాలి



**బాసర వజ్రభారతి న్యూస్ మార్చ్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** నిర్మల్ జిల్లా బాసర పుణ్య క్షేత్రంలో వెలసిన ఆర్జీయూకేటీ కి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాలు నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయం మెమోరాండం మేరకు,పి. సాయి కిరణ్, ఐపీఎస్, భైంసా ఎస్‌డిపిఓ ఇన్‌చార్జ్,బుదవారం బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో డీఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. యూనివర్సిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, సిబ్బందికి భద్రత కల్పించడం, అలాగే యూనివర్సిటీ పరిపాలనతో సమన్వయం చేసుకుంటూ విధులను సమర్ధవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం,విద్యార్థులు అలాగే సిబ్బంది పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# గురుకుల 2026 ఫేజ్ 1 కాంపిటీషన్ పరీక్షలో ఆష్ఠ ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

### ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు తల్లిదండ్రులు

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్



**ముధోల్ వజ్ర భారతి న్యూస్ మార్చ్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఆష్ఠ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల పరీక్షల్లో తమ యొక్క ప్రతిభను అత్యుత్తమంగా కనబరిచినందుకు స్కూలు యజమానంతో పాటు గ్రామ పెద్దలు కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మొదటి దశ ఫలితాల్లో ఐదుగురు తమ యొక్క ప్రతిభను కనబరచాగా, రెండో దశలో ఇంకా ఫలితాలు వెల్లడు ఉన్నాయని ఇన్చార్జి ప్రిన్సిపల్ రామ్మోహన్ తెలిపారు. ఈ విషయమై మండల విద్యాధికారి గోపిడి రమణరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నడపడమే మా యొక్క ఉద్దేశమని, ఆష్ట గ్రామంలోని పలు దాతల సహకారాలతో ఎన్నో రకాలైన అభివృద్ధి పనులను చేసుకున్నామని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఐడి కార్డులు బూట్లు బెల్టుల వంటి వస్తువులను దాతలు సమర్పించారని వాళ్ళ కృషి వల్లే ఈ ఫలితాలు సాధించామని ఆయన చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆష్ఠ గ్రామ సర్పంచ్, నాయకులు లోల మురళి మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి అవసరాలు వచ్చినా తాము ముందున్నామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మన ప్రభుత్వ పాఠశాల నుండి మెరుగైన ఫలితాలను అందివ్వడంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది.

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం ..

### క్యాసారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ

### నిర్మాణానికి 15 లక్షల రూపాయల భారీ విరాళం..

### జయ జయ ధ్వనాల మధ్య విగ్రహ ప్రతిష్టాపన

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు వజ్రభారతి న్యూస్ మార్చి 25 స్టేట్ బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరో మారు తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తూ సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు. చర్చిల నిర్మాణానికి సొంత నిధులు కేటాయిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణానికి 15 లక్షల రూపాయల సొంత నిధులు అందించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు..బుధవారం నిర్వహించిన స్వామివార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథరెడ్డి, కృష్ణ యాదవ్, ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు .

# దోమడుగు అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## దోమడుగులో 79 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**గుమ్మడిదల వజ్రభారతి న్యూస్ మార్చి 25 స్టేట్ బ్యూరో డా. ఏర్పుల శ్రీనివాస్):** నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు వార్డులో హెట్రో డ్రగ్స్ పరిశ్రమ సౌజన్యంతో 79 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, రక్షిత మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపల్ అభివృద్ధి కోసం ఇప్పటికే 15 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి అని తెలిపారు. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల యాజమాన్యాలు సంపూర్ణ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, హెట్రో డ్రగ్స్ పరిశ్రమ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, దోమడుగు కౌన్సిలర్ రాజశేఖర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గతంలో కందకం కబ్జా వల్లనే డ్రైనేజ్ సమస్య

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గతంలో కొందరు కందకం కబ్జా వల్లనే డ్రైనేజీ సమస్య ఏర్పడింది. గతం లో కబ్జాకు గురైన కందకాలను అధికారులు, పాలకవర్గం పట్టించుకోని కబ్జాలకు గురైన కందకాలను గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి.

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

### కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి

టెహ్రాన్: పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

# తేనెటీగల దాడితో పరుగులు

### గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

నంద్యాల: శ్రీశైలం డ్యామ్ వద్ద తీవ్ర విషాదం నెలకొంది. తేనెటీగల దాడిలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. పిల్లి వీరస్వామి(52) అనే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్.. శ్రీశైలం డ్యామ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో ఉండగా వీరస్వామిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. విపరీతంగా కుడుతుండడంతో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.. దాడి నుంచి తప్పించుకునే క్రమంలో పరుగులు తీశారు. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. కానిస్టేబుల్ మృతి బాధిత కుటుంబం, డిపార్ట్‌మెంట్‌లో తీరని శోకాన్ని మిగిల్చింది.



# రెడ్డిపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం

### జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వెంకటయ్య

### గ్రామ సర్పంచ్ పద్మ అశోక్

**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 25 జిల్లా రిపోర్టర్ (బి.మహేందర్):** మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా రెడ్డిపల్లి గ్రామములో పశుసంవర్ధక శాఖ, నోవార్టీస్ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాదుల నివారణ చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో 24 పశువులకు గర్భకోశ వ్యాదుల చికిత్సలు,2 పశువులకు కృత్రిమ గర్భదరణ ,34 పశువులకు సాధారణ చికిత్సలు 44 దూడలకు నట్టల నివారణ మందులు వేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.వెంకటయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ డా.జనార్ధన్ రావు,డా.సౌమిత్ కుమార్, డా.వీరేశం,డా.స్వప్న డా,ప్రియాంక,డా.ఫరీన్, గ్రామ పంచాయతీ ఇందిరా ప్రభాకర్ ,గ్రామ ఉప సర్పంచ్,గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పాడి రైతులు,నోవార్టీస్ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ వారు గజేందర్,ప్రకాష్ పవన్ పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆంజనేయులు పాడి రైతులు పశు సంవర్ధక సిబ్బంది ఆంజనేయులు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్,వెంకటేష్ యేసుప్రభు పాల్గొన్నారు.

# చంద్రగిరి కోట వద్ద క్షుద్రపూజలు

తిరుపతి: చంద్రగిరి కోట వద్ద క్షుద్రపూజల ఆనవాళ్లతో కలకలం రేగింది. సోమవారం అర్ధరాత్రి కోట పడమర ప్రవేశ ద్వారం వద్ద నడిరోడ్డుపై పసుపు, కుంకుమ, నిమ్మకాయలు పెట్టి వింత ఆకృతులతో ముగ్గులు వేసి ఉన్నారు. కోటకు సెక్యూరిటీ సిబ్బంది ఉండగా నడిరోడ్డుపై పూజలు ఎలా చేశారనే అనుమానం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. గతంలో కూడా గుప్తనిధుల కోసం అనేకమంది పూజలు చేసి వుండడంతో ఈ విషయాన్ని పురావస్తుశాఖ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. పోలీసులు కూడా ఆరా తీస్తున్నారు.




## వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలి

### ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 25 జిల్లా రిపోర్టర్ బి.మహేందర్):** కేంద్ర ప్రభుత్వం 2025 మార్చిలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కొల్చారం యూనిట్ సభ్యులు బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలిడేషన్ చట్టం ద్వారా పెన్షన్ దారులకు నష్టం జరుగుతుందని, ఆ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస చారిని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, మల్లారెడ్డి, సామ్యూయల్, దశరథ రాములు, సయ్యద్ సాదిక్ అలీ, యూసఫ్ బి, సుధాకర్, నాగమ్మ, సరస్వతి, షాబుద్దీన్, వీరయ్య, భాగమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి కమిషనర్ తిరుపతికి ఆహ్వానం

### కోదండ రామాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంత గారి ఆంజనేయులు



**జిన్నారం మున్సిపల్ వజ్రభారతి న్యూస్ మార్చి 25 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని జిన్నారం కమిషనర్ తిరుపతికి శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రికను రామాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంతగారి ఆంజనేయులు యాదవ్, కమిటీ సభ్యులు అందజేశారు..ఈ సందర్భంగా రామాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నిరంతగారి ఆంజనేయులు మాట్లాడుతూ ఈనెల 27న జిన్నారంలో జరిగే అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంజీవ, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ఎర్రవాలి ప్రవీణ్, కావలి మోహన్, పల్నాటి భాస్కర్, బాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, తోట సంజీవ, తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి కూలీలకు గ్యాస్ కొరత

### మరోపక్క వంట కట్టెపులలకు ఫారెస్ట్ అధికారులు వేధింపులు

హైదరాబాద్ వజ్రభారతి న్యూస్ మార్చి 25 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్): పీఏ పల్లి ఉమ్మడి మండలం ఘాట్ నెమలిపురం గ్రామములో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశములు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ కూలీల సమస్యను తెలుసుకొని ఉపాధి కూలీల సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడుతూ ఇరాన్ యుద్ధం పేరుతో వంట గ్యాస్ కొరత సృష్టించి ఉపాధి కూలీలకు ఇబ్బందులు గురిచేస్తున్నారని కట్టెల పోయి తో వంటలు చేసుకుందాం మన్నా కట్టెపుల్లలు తెచ్చుకుందాం మన్నా ఫారెస్ట్ అధికారులు అడ్డుదలిగి వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఆరు వారాలు పనిచేసిన డబ్బులు రాకపోవటం వల్ల కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి హామీ పనికి రావడానికి ఇష్టపడటం లేరని బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం వి బి జి రామ్ జ చట్టం కూలీలకు డబ్బులు రాకుండా చేసే చట్టం ఈ కొత్త చట్టమని వారు తెలిపారు పని ప్రదేశంలో రెండు పూటల ఫోటోలు తీయడం వల్ల కూలీలు పనికి రాకుండా పోతున్నారని పని ప్రదేశంలో ఫోటోలు రాకపోవడం వల్ల కూలీలు పంపించడం జరుగుతుంది. కూలీలకు పని లేకుండా పోతుందని ఈ కొత్త చట్టాన్ని వ్యతిరేకంగా కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని ఉపాధి కూలీలకు వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని వంట చేసుకోవటానికి కట్టెపుల్లలు తెచ్చుకోవటానికి ఫారెస్ట్ అధికారులు అనుమతించాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని రోజు కూలి 600 ఇవ్వాలని కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని పాత చట్టం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కోన్ రెడ్డి లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా యాదయ్య చెన్న పోయిన వెంకటరమణ రుద్రాక్ష యాదగిరి సహాయ కార్యదర్శి మణికంత సత్తయ్య కమిటీ సభ్యులు ఉల్లంకొండ పద్మ కురుమేటి వెంకటేశ్వర్లు చింతకాయల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## చిట్కుల్ లో శాస్త్రోక్తంగా శ్రీ సీత రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం





### భక్తులకు దర్శనం ఇచ్చిన సీతా రాములు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు కాలనీ వాసులు భక్తులు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన దాతలు నీలం మధు ముదిరాజ్ దంపతులు

**సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ మార్చి 25 స్టేట్ బ్యూరో డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్):** ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ



కార్యక్రమం కన్నులపండువగా ముగిసింది. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారుజాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు.

ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు. .

విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం

### అంగరంగ వైభవంగా మూడు రోజులుగా జరగనున్న కార్యక్రమాలు

### శ్రీ సీతారామ దేవాలయ కమిటీ అష్ట






**ముధోల్ వజ్రభారతి న్యూస్ మార్చ్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం అష్ట గ్రామంలో శ్రీ సీతారామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి సర్వం సిద్ధమైనట్లు ఆలయ కమిటీ తెలియజేశారు.
మూడు రోజులపాటు జరిగేటటువంటి ఉత్సవాల్లో పెళ్లి పందిరి పూజ మొదలుకొని అభిషేక అర్చనలు, తలంబ్రాలు, అభిషేకాలు, భజన కీర్తనల మధ్య అంగరంగ వైభవంగా జరిగేటటువంటి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అనంతరం చివరి రోజు అయినటువంటి మూడవరోజు మహా అన్నదాన ప్రసాదం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు వస్తున్నట్లు ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులందరూ ఎక్కువ మొత్తంలో హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాముని సేవకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ వారు కోరారు.

## సిసి రోడ్డు ప్రొసీడింగ్ కాపీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

### భైంసా పట్టణ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే చేతుల మీదుగా కాపీలు అందజేత



**భైంసా వజ్రభారతి న్యూస్ మార్చ్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోల్సా గ్రామనికి సుమారు 20 లక్షల రూపాయల సీసీ రోడ్డు పోచమ్మ టెంపుల్ నుండి మహాదేవ్ మందిర్ వరకు నిర్మాణం యొక్క ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ భైంసా పట్టణం బ్లాక్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రె ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందూలాల్ పాటిల్, బెంబెర్ సర్పంచ్ చుక్క బొట్ల జ్యోతి, లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఝురి (బి) తండా సర్పంచ్ ధనసింగ్ ఆధ్వర్యంలోజంగు పోతన్న యాదవ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి,ముధోల్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ కి గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## ఫలించిన యువ నాయకుడి కృషి

### ఆరు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం

### యువ నాయకుడు శ్రవణ్ గౌడ్

**సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 25 రిపోర్టర్:(జింక గణేష్)**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని గుమ్మడిదల మున్సిపాలిటీలోని దోమడుగు గ్రామంలో దోమడుగు బస్ స్టాప్ నుండి 3వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ ఇంటి వరకు రోడ్డు నిర్మాణం కోసం ఆరు నెలల క్రితమే ఆయన మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడంతో, నేడు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. పాత రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,శ్రవణ్ గౌడ్ నిరంతర ఫాలోఅప్‌తో ఈ పనిని సాధించారు.రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: సీపీ సజ్జనార్



హైదరాబాద్ వజ్రభారతి న్యూస్ మార్చి 25 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్): హైదరాబాద్‌లో పెట్రోల్,డీజిల్ కొరత లేదని, సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని సీపీ సజ్జనార్ తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టవద్దని సూచించారు. ఈ ప్రకటన ద్వారా ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తగ్గించే ప్రయత్నం చేశారు.

Printed, Published, Edited & Owned by **PAMMI YEDUKONDALU**, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at **SRI SATYA OFFSET PRINTERS**, Venkatrama Theater Street, **TADEPALLIGUDEM** - 534 102, West Godavari Dt., A.P. Editor : **PAMMI YEDUKONDALU**